AKANDA BHOOMI RNI : APTEL/2022/84042

# అఖండ భూమి

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య సంచలన దినపత్రిక

సంపుటి : 03 సంచిక : 133 చీఫ్ ఎడిటర్ : ఈశ్వరయ్య పేజిలు : 08, సోమవారం 23-06-2025 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,




అమెరికా భీకర దాడులు... ఇరాన్ అధ్యక్షుడితో మాట్లాడిన ప్రధాని మోదీ




ఇరాన్ నుంచి ఢిల్లీ చేరుకున్న మరో 311 మంది భారతీయులు

## చంద్రబాబు ముఖంలో
# అదే క్రూరత్వం, కుటిలత్వం

**కూటమి పాలనలో రైతులు తీవ్ర అవస్థలు పడుతున్నారు.**

ముఖ్యమంత్రిగా చంద్రబాబు పని అయిపోయిందని.. ప్రజా సమస్యలపై ఢిల్లీకి వెళ్లే ఓపిక కూడా ఆయనకు లేకుండా పోయిందని వైఎస్సార్‌సీపీ స్టేట్ కో ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు.

మామిడి రైలు సమస్యలు ప్రభుత్వానికి పట్టడం లేదు.



గుంటూరు: ముఖ్యమంత్రిగా చంద్రబాబు పని అయిపోయిందని.. ప్రజా సమస్యలపై ఢిల్లీకి వెళ్లే ఓపిక కూడా ఆయనకు లేకుండా పోయిందని మిగతా 2లో

## ఇలాంటి చిల్లర చేష్టలు, పనికిరాని కేసులు



ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అక్రమ అరెస్టుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు

శంషాబాద్ విమానాశ్రయంలో హుజూరాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని అక్రమంగా అరెస్టు చేయడం అత్యంత దుర్మార్గమైన చర్య అన్నారు.

హైదరాబాద్: ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అక్రమ అరెస్టుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శంషాబాద్ విమానాశ్రయంలో హుజూరాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని మిగతా 2లో

## మోడీ మెప్పు కోసం
# ఇంత దిగజారుడు తనమా?

**'కూటమి ప్రభుత్వానికి పైత్యం పరాకాష్టకు చేరింది.**

విశాఖ వేదికగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన అంతర్జాతీయ యోగా దినోత్సవాలపై కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా పోస్టు పెట్టారు.

ఏం చేసినా నోరు మెదపరనే కదా ఈ నిర్లక్ష్యం. మోడీ మెప్పు కోసం ఇంత దిగజారుడు తనమా?. కూటమి ప్రభుత్వానికి ఇది నిజంగా సిగ్గుచేటు.




విశాఖ వేదికగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన అంతర్జాతీయ యోగా దినోత్సవాలపై కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్ర వ్యాఖ్యలు చేశారు.ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా పోస్టు పెట్టారు. 'కూటమి ప్రభుత్వానికి పైత్యం పరాకాష్టకు చేరింది. మిగతా 2లో

## కేసీఆర్‌ను కూడా విచారించాల్సిందే



⌘ఫోన్ ట్యాపింగ్ విషయంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చాలా కుటుంబాల ఉసురుపోసుకుందని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు.

⌘ఫోన్ ట్యాపింగ్ విషయంలో తాను మొదటి నుంచి అన్ని విషయాలను చెప్పుకుంటూ వస్తున్నానని అన్నారు.

⌘అందరి కంటే ముందు ఆరోపణలు చేసింది తానేనని తెలిపారు. మిగతా 2లో

## 'చంద్రబాబును నేనే
# స్వయంగా ఆహ్వానిస్తా'

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటన ముగిసింది.**

**హరీశ్ రావు అబద్ధాలు వింటే దేవుడు కూడా ఆశ్చర్యపోతాడు..**

**ఇతన్ని సృష్టించింది నేనేనా? అని**

**కిషన్ రెడ్డికి కేటీఆర్ ప్రైవేట్ ట్యూషన్ మాస్టర్.**

రాష్ట్రాల మధ్య జలవివాదాలు చర్చల ద్వారానే పరిష్కారమవుతాయి

గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుపై ఏపీ సీఎం చంద్రబాబుతో చర్చలకు సిద్ధం

పీఎఫ్ఆర్ ఇచ్చే ముందు తెలంగాణను సంప్రదించకపోవడమే వివాదానికి కారణం

ఈ నెల 23న కేబినెట్ సమావేశం అనంతరం ఏపీని చర్చలకు ఆహ్వానిస్తామన్న సీఎం

ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేత హరీష్ రావుపై ఘాటు వ్యాఖ్యలు చేశారు.

తెలంగాణలో ప్రాజెక్టులు కట్టిందంటే ఒకటి నిజాం, మరొకటి కాంగ్రెస్ అని అన్నారు.

కేసీఆర్ కట్టింది ఏం లేదని విమర్శించారు

పోలవరంలో మార్పులకు తెలంగాణ అనుమతి తప్పనిసరి అని స్పష్టం చేశారు.

అతి తెలివితో అసహనంతో మాట్లాడుతున్నారని విమర్శించారు.

ఇప్పుడు ఎవరు ఒప్పుకున్నా..ఒప్పుకోకపోయినా మోడీకి చంద్రబాబు అవసరం ఉంది.

ఏపీలో టీడీపీ మళ్ళీ గెలవాలంటే గోదావరి నీళ్లు చాలా అవసరం. తెలంగాణలో బీఆర్ఎస్ బతకాలంటే నీళ్ల అంశాన్ని సంజీవనిలా వాడుకోవాలని చూస్తుంది అని అన్నారు.




ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటన ముగిసింది. ఈ సందర్భంగా అక్కడ ఆయన మీడియా ప్రతినిధులతో చిట్‌చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేత హరీష్ రావుపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. మిగతా 2లో

## ప్రజలు ఇబ్బంది పడుతున్నారు



❄పోలవరం ప్రాజెక్టు సంబంధించి ఏపీలో కలిపిన ఐదు ముంపు గ్రామాలను తిరిగి తెలంగాణకు ఇవ్వాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు.

❄ఈ నెల 25వ తేదీన తెలంగాణ, ఏపీ, ఛత్తీస్‌గఢ్, ఒడిశా రాష్ట్రాల సీఎంలతో ప్రగతి ఎజెండా పేరిట ప్రధాని నరేంద్ర మోడీ నిర్వహించే సమావేశంలో ఈ అంశంపై చర్చించాలని డిమాండ్ చేశారు.

పోలవరం ప్రాజెక్టు సంబంధించి ఏపీలో కలిపిన ఐదు ముంపు గ్రామాలను తిరిగి తెలంగాణకు ఇవ్వాలని మిగతా 2లో

## బ్రిటన్‌లో యోగాకు విస్తృత ప్రజాదరణ



లండన్‌లో భారత హై కమిషన్ ఆధ్వర్యంలో యోగా డే ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించింది.

11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ప్రపంచవ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా లండన్‌లో భారత హై కమిషన్ ఆధ్వర్యంలో యోగా డే ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించింది.ఈ కార్యక్రమానికి బ్రిటన్ రాజు కింగ్ ఛార్లెస్ మిగతా 2లో

## ఇజ్రాయెల్‌కు అంత సామర్థ్యం లేదు

ఇరాన్- ఇజ్రాయెల్ మధ్య పరస్పర దాడులు కొనసాగుతున్నాయి.

ఈ క్రమంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ టెల్‌అవీవ్‌ను ఉద్దేశిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు.



ఇరాన్- ఇజ్రాయెల్ మధ్య పరస్పర దాడులు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ టెల్‌అవీవ్‌ను ఉద్దేశిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు.తమ సాయం లేకుండా మిగతా 2లో

## అమెరికాతో మాకేంటి.. ఇరాన్ సంగతి మేమే తేలుస్తాం

ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య భీకర యుద్ధం కొనసాగుతున్న వేళ ప్రధాని బెంజిమెన్ నెతన్యాహు సంచలన వ్యాఖ్యలు చేశారు.



టెల్ అవీవ్: ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య భీకర యుద్ధం కొనసాగుతున్న వేళ ప్రధాని బెంజిమెన్ నెతన్యాహు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇరాన్‌లో అణు కేంద్రాలన్నింటినీ ధ్వంసం చేసే మిగతా 2లో

## నెల్లూరు జిల్లా ఏఎస్ పేట వద్ద హైవేపై ప్రమాదాల జోన్‌ను పరిశీలించిన మంత్రి ఆనం



● ఏఎస్ పేట వద్ద ప్రమాదాలపై మంత్రి ఆనం దృష్టి

● ఆత్మకూరు సమీపంలో ప్రమాదాల జోన్ పరిశీలించిన మంత్రి ఆనం

● ప్రమాదాలు కట్టడికి పటిష్ట చర్యలు చేపడతామన్న మంత్రి మిగతా 2లో

## యోగా డే ఘన విజయంపై
# సీఎం చంద్రబాబు సమీక్ష

**'యోగాంధ్ర' సూపర్ హిట్ అయింది..**

**ప్రజల భాగస్వామ్యంతోనే విజయం**

యోగా డే ఘన విజయంపై సీఎం చంద్రబాబు సమీక్ష..

అధికారులకు అభినందనలు

విశాఖ కలెక్టరేట్‌లో మంత్రులు, అధికారులతో చంద్రబాబు సమావేశం

ప్రపంచ రికార్డుల సాధనపై సిబ్బందికి సీఎం అభినందనలు

మన్య ముఖ్యమంత్రి

విశాఖలో 3 లక్షల మందికి పైగా యోగా సాధన

క్యూఆర్ కోడ్ స్కానింగ్‌తో పక్కాగా హాజరు లెక్కింపు



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా విశాఖపట్నంలో నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమం సూపర్ హిట్ అయిందని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు.కాసేపటి క్రితం ఆయన విశాఖపట్నంలో మీడియాతో మాట్లాడుతూ.. 11వ అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా తాము మొదటిసారి నిర్వహించిన యోగాంధ్ర ఈవెంట్‌కు రెండు గిన్నిస్ బుక్ రికార్డులు

## మరో నాలుగేళ్లు రైతులకు ఇబ్బందులు తప్పవు




● జిల్లాలో మామిడి రైతుల పరిస్థితి దారుణం ఉందని మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ నేత పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు.

● చిత్తూరు బీవీరెడ్డి కాలనీలో పీలేరు మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి సతీమణి నీరజను పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ మిథున్‌రెడ్డి, కుటుంబ సభ్యులు పరామర్శించారు. మిగతా 2లో

## బ్రిటన్‌లో యోగాకు విస్తృత ప్రజాదరణ

ప్రత్యేక సందేశం పంపించారు. యోగా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తోందని ఆయన పేర్కొన్నారు. బ్రిటన్‌లో ప్రజలు పెద్దఎత్తున యోగాను స్వీకరించడం హర్షణీయం అని తెలిపారు. యోగా భారతదేశం నుంచి పుట్టినప్పటికీ, అది ఇప్పుడు ప్రపంచ ప్రజల ఆరోగ్య సాధనగా మారిందని కొనియాడారు. ఈ సంవత్సరం యోగా దినోత్సవానికి శ్రీస్తు టశీతీ నాఅవ జుఖతీస్త్ర, నాఅవ ఎముశ్రీస్త్ర అనే థీమ్‌ని ఎంచుకున్నారు. దీనిపై కింగ్ ఛార్లెస్ స్పందిస్తూ.. ప్రస్తుత, భవిష్యత్ తరాల కోసం సంతోషకరమైన, ఆరోగ్యకరమైన భవిష్యత్తును భద్రపరచడానికి ప్రపంచం ఏకం కావడం ఎంత ముఖ్యమో మనకు గుర్తుచేస్తుందన్నారు. భవిష్యత్ తరాల కోసం ఆరోగ్యకరమైన జీవన శైలిని ప్రోత్సహించడంలో యోగా కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. యోగా వ్యక్తిగత ఆరోగ్యానికి మాత్రమే కాక, సమాజం మొత్తానికి శాంతి, స్థిరత్వాన్ని అందించగలదని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు.

## ఇజ్రాయెల్‌కు అంత సామర్థ్యం లేదు

ఫోర్డ్‌లోని భూగర్భ అణుకేంద్రాన్ని నాశనం చేసే సామర్థ్యం ఇజ్రాయెల్‌కు లేదన్నారు. (స్థానిక కాలమానం ప్రకారం) న్యూజెర్సీలో విలేకరులతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. సై అంటే సైఇజ్రాయెల్ ఇప్పటివరకు జరిపిన దాడుల్లో గణనీయమైన సైనిక లాభాలను సాధించిందని ట్రంప్ పేర్కొన్నారు. అయితే, అమెరికా సాయం లేకుండా ఇరాన్‌కు చెందిన ఫోర్డ్ భూగర్భ అణుకేంద్రాన్ని నాశనం చేసే సామర్థ్యం టెల్‌అవీవ్‌కు లేదు. ఒకవేళ వారు దాడులు చేసినా అది పెద్ద ప్రభావం చూపించవన్నారు. వారికి ఆ సామర్థ్యం లేదన్నారు. ఈసందర్భంగా తాను దౌత్యానికి కట్టుబడి ఉన్నానని చెప్పిన ఆయన.. సైనిక కార్యకలాపాలను ఆపేయాలని ఇజ్రాయెల్‌ను ఒప్పించడం ప్రస్తుతానికి అసంభవమన్నారు. ఎవరైనా గెలుస్తుంటే ఇలాంటి అభ్యర్థనలు చేయడం కష్టమని తాను భావిస్తున్నట్లు తెలిపారు.

### అమెరికాతో మాకేంటి.. ఇరాన్ సంగతి మేమే తేలుస్తాం

సామర్థ్యం తమ దేశానికి ఉందన్నారు. న్యూక్లియర్ స్థావరాలపై దాడులు చేసేందుకు అమెరికా ఆదేశాల కోసం వేచి చూడలేము అంటూ కామెంట్స్ చేశారు. తాజాగా ఇజ్రాయెల్ ప్రధాని బెంజిమెన్ నెతన్యాహు మాట్లాడుతూ..'ఇరాన్‌పై దాడిలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేరాలనుకుంటున్నారా లేదా అనేది పూర్తిగా ఆయన వ్యక్తిగత నిర్ణయమే. ఇరాన్‌లో ఫోర్డ్‌లోని భూగర్భ అణు కేంద్రంతో సహా ఇరాన్ న్యూక్లియర్ స్థావరాలపై దాడి చేసేందుకు సిద్ధంగా ఉన్నాం. ఇరాన్‌లో అణు కేంద్రాలన్నింటినీ ధ్వంసం చేసే సామర్థ్యం ఇజ్రాయెల్‌కు ఉంది. ఇందుకు అమెరికా నుంచి గ్రీన్ సిగ్నల్ వచ్చే వరకు వేచి చూసే ఆలోచనేమీ లేదు. ఇప్పటివరకు నిర్వహించిన దాడుల విషయంలో కూడా యూఎస్ ఆదేశాల కోసం వేచి చూడలేదు. ఇరాన్‌లో పరిపాలనను పతనం చేసే ఉద్దేశం మాకు లేదు.

## కేసీఆర్‌ను కూడా విచారించాల్సిందే

ఫోన్ ట్యాపింగ్ విషయంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చాలా కుటుంబాల ఉసురుపోసకుందని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. కరీంనగర్ లో అంతర్జాతీయ యోగా డే కార్యక్రమానికి హాజరైన ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఫోన్ ట్యాపింగ్ విషయంలో తాను మొదటి నుంచి అన్ని విషయాలను చెప్పుకుంటూ వస్తున్నానని అన్నారు. అందరి కంటే ముందు ఆరోపణలు చేసింది తానేనని తెలిపారు. ప్రధానంగా ఫోన్ ట్యాపింగ్ హైదారాబాద్ , సిరిసిల్ల కేంద్రంగా జరిగిందని ఆరోపించారు. సిరిసిల్ల కేంద్రంగా జరిగిందంటే ఇప్పటికే ప్రజలకు విషయం అర్థం అయిందని.. కుట్ర వెనుక ఎవరున్నారో స్పష్టంగా తెలుస్తోందని అన్నారు. ఈ అంశంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు, రాధాకిషన్ రావులు అనేక కుటుంబాలను నాశనం చేశారని.. వారికి బీజేపీ నాయకులు, కార్యకర్తల ఉసురు తగులుతుందని కామెంట్ చేశారు.

## ప్రజలు ఇబ్బంది పడుతున్నారు

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. పోలవరం ముంపుపై, ఏపీలో కలిసిన ఐదు గ్రామాలను తిరిగి తెలంగాణలో కలపాలనే డిమాండ్‌తో తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో కవిత ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ నెల 25వ తేదీన తెలంగాణ, ఏపీ, ఛత్తీస్‌గఢ్, ఒడిశా రాష్ట్రాల సీఎంలతో ప్రగతి ఎజెండా పేరిట ప్రధాని నరేంద్ర మోదీ నిర్వహించే సమావేశంలో ఈ అంశంపై చర్చించాలని డిమాండ్ చేశారు.

## ఇలాంటి చిల్లర చేష్టలు, పనికిరాని కేసులు

అక్రమంగా అరెస్టు చేయడం అత్యంత దుర్మార్గమైన చర్య అన్నారు. సీఎం రేవంత్ నిరంకుశ వైఖరిని తీవ్రంగా ఖండించారు. ముఖ్యమంత్రి అక్రమాలను, మంత్రుల అవినీతిని, కాంగ్రెస్ నేతల దుర్మార్గాలను అడుగడుగునా ప్రశ్నిస్తున్నారు కాబట్టే ఆయనపై కక్షకట్టి అక్రమ కేసులు బనాయిస్తున్నారని మండిపడ్డారు. గత ఏడాదిన్నర కాలంగా కాంగ్రెస్ సర్కార్ ప్రజలకు చేస్తున్న అన్యాయాలపై నిలదీస్తున్న కౌశిక్ రెడ్డిని తప్పుడు కేసులతో ఇబ్బంది పెట్టే కుట్ర అనేక నెలల నుంచి కొనసాగుతూనే ఉందన్నారు. ఇలాంటి చిల్లర చేష్టలు, పనికిరాని కేసులు, బీఆర్ఎస్ నేతల సంకల్పాన్ని, మనోధైర్యాన్ని ఎప్పటికీ దెబ్బతీయలేవని చెప్పారు. ఇందిరమ్మ రాజ్యమని చెప్పుకునే రేవంత్ ఎమర్జెన్సీని తలపించేలా ప్రశ్నించే గొంతులపై అణచివేత చర్యలతో ప్రజాక్షేత్రంలో అబాసపాలవుతున్నాడని తెలిపారు.

### నెల్లూరు జిల్లా ఏఎస్ పేట వద్ద హైవేపై ప్రమాదాల జోన్‌ను పరిశీలించిన మంత్రి ఆనం

నెల్లూరు జిల్లా ఆత్మకూరు సమీపంలోని ముంబై జాతీయ రహదారిపై ఏఎస్ పేట క్రాస్ రోడ్డు వద్ద తరచూ జరుగుతున్న ప్రమాదాలపై రాష్ట్ర మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి దృష్టి సారించారు. శనివారం ఆయన అధికారులతో కలిసి ఈ ప్రమాదకర ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, కృష్ణపట్నం పోర్టు - ముంబై జాతీయ రహదారిపై నిత్యం జరుగుతున్న ప్రమాదాల నివారణకు రాష్ట్ర అధికారులతో కలిసి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గతంతో పోలిస్తే ప్రమాదాలు తగ్గాయని మంత్రి పేర్కొన్నారు. 2024 జూన్ నాటికి ఏడాది కాలంలో 22 ప్రమాదాలు జరిగితే, కూటమి ప్రభుత్వం తీసుకున్న చర్యల వల్ల ఈ ఏడాది జూన్ నాటికి ఆ సంఖ్య 10కి తగ్గిందని వివరించారు. ఆత్మకూరు సర్కిల్ పరిధిలో 2024లో 68 ప్రమాదాల్లో 37 మంది మరణించగా, ఈ ఏడాది ఇప్పటివరకు 27 ప్రమాదాల్లో 16 మంది మృతి చెందారని తెలిపారు.

## మరో నాలుగేళ్లు రైతులకు ఇబ్బందులు తప్పవు

చిత్తూరు జిల్లా: జిల్లాలో మామిడి రైతుల పరిస్థితి దారుణం ఉందని మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ నేత పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. చిత్తూరు బీవీరెడ్డి కాలనీలో పీలేరు మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి సతీమణి నీరజను పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ మిథున్‌రెడ్డి, కుటుంబ సభ్యులు పరామర్శించారు. అనంతరం పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. గతంలో ఎప్పుడూ లేని విధంగా మామిడి కాయలు కొనుగోలు చేసేందుకు ఫ్యాక్టరీ యాజమాన్యాలు ముందుకు రావడం లేద న్నారు. వైఎస్ జగన్ పాలనలో మామిడి రైతులకు మేలు జరిగింది. గత మూడేళ్లుగా కిలో మామిడి సరాసరి రూ.25 రూపాయలకు అమ్మకం చేశారు. గత ఏడాది కిలో మామిడి 27 రూపాయలుపైనే అమ్మకం చేశారు. కూటమి ప్రభుత్వం పాలనలో కిలో మూడు రూపాయలకు అమ్మకం చేద్దామన్న కొనుగోలు చేయని దుస్థితి ఏర్పడింది. చంద్రబాబు గతంలో వ్యవసాయం దండగ అన్న వ్యక్తి.. ఈరోజు రైతులకు ఏవిధం మేలు చేస్తాడు. రాష్ట్రంలో మామిడి, మిర్చి, పొగాకు, టమోటా పంటకు గిట్టుబాటు ధర కల్పించలేదు. మరో నాలుగేళ్లు రైతులకు ఈ పాలనలో ఇబ్బందులు తప్పవు" అని పెద్దిరెడ్డి అన్నారు.

### ఇరాన్ నుంచి ఢిల్లీ చేరుకున్న మరో 311 మంది భారతీయులు

యుద్ధ వాతావరణంతో అట్టుడుకుతున్న ఇరాన్‌లో చిక్కుకున్న భారతీయ పౌరులను స్వదేశానికి రప్పించేందుకు భారత ప్రభుత్వం చేపట్టిన 'ఆపరేషన్ సింధు' ముమ్మరంగా కొనసాగుతోంది. అమెరికా బాంబర్ విమానాలు ఇరాన్‌లోని కీలక అణు కేంద్రాలపై దాడులు చేయడంతో మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు తారాస్థాయికి చేరాయి. ఈ క్లిష్ట పరిస్థితుల నడుమ, తాజాగా మరో 311 మంది భారతీయులు ఇరాన్‌లోని మష్హద్ నగరం నుంచి ప్రత్యేక విమానంలో దేశ రాజధాని ఢిల్లీకి సురక్షితంగా చేరుకున్నారు. ఈ తరలింపు వివరాలను విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ (ఎంఈఏ) అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ ఆదివారం ఎక్స్ వేదికగా వెల్లడించారు. "ఆపరేషన్ సింధు కొనసాగుతోంది. జూన్ 22వ తేదీ సాయంత్రం 4:30 గంటలకు మష్హద్ నుంచి ప్రత్యేక విమానంలో 311 మంది భారతీయ పౌరులు న్యూఢిల్లీకి చేరుకున్నారు. దీంతో ఇరాన్ నుంచి ఇప్పటివరకు మొత్తం 1,428 మంది భారతీయులను సురక్షితంగా తరలించగలిగాం" అని ఆయన తన ప్రకటనలో తెలిపారు.

### అమెరికా భీకర దాడులు... ఇరాన్ అధ్యక్షుడితో మాట్లాడిన ప్రధాని మోదీ

ఇరాన్ పై అమెరికా భీకర దాడుల నేపథ్యంలో మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు పెరిగిపోతుండడం పట్ల భారత ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే ఉద్రిక్తతలు తగ్గించి, దౌత్యపరమైన చర్యల ద్వారా శాంతిని పునరుద్ధరించాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు నేడు ఇరాన్ అధ్యక్షుడు డాక్టర్ మసూద్ పెజెష్కియాన్‌తో ఫోన్‌లో మాట్లాడారు. ఈ సంభాషణ వివరాలను ప్రధాని మోదీ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్‌లో పంచుకున్నారు. "ఇరాన్ అధ్యక్షుడు డాక్టర్ పెజెష్కియాన్‌తో మాట్లాడాను. ప్రస్తుత పరిస్థితిపై మేమిద్దరం వివరంగా చర్చించుకున్నాం. ఇటీవల పెరిగిన ఉద్రిక్తతల పట్ల తీవ్ర ఆందోళన వ్యక్తం చేశాను. తక్షణమే ఉద్రిక్తతలు తగ్గించాలని, చర్చలు, దౌత్యం ద్వారా ముందుకు సాగాలని తెలిపాను. ప్రస్తుత పరిస్థితుల్లో అదే మెరుగైన మార్గమని తెలిపారు. ప్రాంతీయ శాంతి, భద్రత, స్థిరత్వం త్వరగా పునరుద్ధరించాలని స్పష్టం చేశాను" అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

# 'చంద్రబాబును నేనే స్వయంగా ఆహ్వానిస్తా'

తెలంగాణలో ప్రాజెక్టులు కట్టిందంటే ఒకటి నిజాం, మరొకటి కాంగ్రెస్ అని అన్నారు. కేసీఆర్ కట్టింది ఏం లేదని విమర్శించారు. పోలవరంలో మార్పులకు తెలంగాణ అనుమతి తప్పనిసరి అని స్పష్టం చేశారు. తెలివితేటలకు పొడుగ్గా పెరగడానికి సంబంధం లేదని.. అంత ఎత్తు పెరిగిన హరీష్ రావు లో తెలివి ఎంతుందో అందరికీ తెలుసని ఎద్దేవా చేశారు. అతి తెలివితో అసహనంతో మాట్లాడుతున్నారని విమర్శించారు. హరీష్ రావు, కేసీఆర్‌ల అబద్ధాలు వింటే..దేవుడు కూడా ఆశ్చర్యపోతాడు.. నేనేనా వీళ్లను సృష్టించింది అని.. వీళ్లు ఆ రేంజ్‌లో అబద్ధాలు చెబుతున్నారంటూ సీఎం రేవంత్ హాట్ కామెంట్స్ చేశారు. ఇప్పుడు ఎవరు ఒప్పుకున్నా..ఒప్పుకోకపోయినా మోడీకి చంద్రబాబు అవసరం ఉంది. ఏపీలో టీడీపీ మళ్ళీ గెలవాలంటే గోదావరి నీళ్లు చాలా అవసరం. తెలంగాణలో బీఆర్ఎస్ బతకాలంటే నీళ్ల అంశాన్ని సంజీవనిలా వాడుకోవాలని చూస్తుంది అని అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో బీఆర్ఎస్ రాజకీయంగా చచ్చిపోయింది. నీళ్లు, నిధులు, నియామకాల పేరుతో బీఆర్ఎస్ ఇంతకాలం బతికిందని అన్నారు. ఏపీతో చర్చలకు మేమే ఒకడుగు ముందుకేస్తాం.. ఏపీతో వివాదాలు కోరుకోవడం లేదని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. కేంద్రమంత్రి, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు కిషన్ రెడ్డి పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీరియస్ అయ్యారు. ఢిల్లీలో ఇవాళ మీడియా ప్రతినిధులతో సీఎం రేవంత్ చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కేటీఆర్ కు కిషన్ రెడ్డి లైజనింగ్ ఆఫీసర్‌గా పనిచేస్తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ ఆర్గాన్ డొనేషన్ చేసింది కాబట్టే..పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ 8 ఎంపీ స్థానాలు గెలిచిందని అన్నారు. కిషన్ రెడ్డికి కేటీఆర్ ప్రైవేట్ ట్యూషన్ మాస్టర్‌గా పనిచేస్తున్నారని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ కోసం బీజేపీ, బీజేపీ కోసం బీఆర్ఎస్ పనిచేస్తున్నాయని.. ఇప్పుడు ఇద్దరి బంధం చాలా స్ట్రాంగ్‌గా ఉందని తీవ్ర విమర్శలు చేశారు. ఈ బంధమే మెదక్‌లో బీఆర్ఎస్‌ను ఓడించిందని అయినా.. బుద్ధి రావడం లేదని అన్నారు. అంతకుముందు బనకచర్ల ప్రాజెక్ట్‌పైనా సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ప్రాజెక్టు విషయంలో కూర్చుని మాట్లాడుకుంటే ఏ వివాదం ఉండదన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పీఎఫ్ఆర్ ఇవ్వడం వల్లే వివాదం మొదలైందని, ఏపీ పీఎఫ్ఆర్ ఇచ్చిన వెంటనే కేంద్రం కూడా స్పందిస్తోందన్నారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేడు మీడియాతో చిట్ చాట్ నిర్వహించారు. బనకచర్లపై ప్రాజెక్టుపై రేవంత్ రెడ్డి మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. ఏపీతో ఎలాంటి వివాదాలు కోరుకోవడం లేదన్నారు. చేశారు. ఈ ప్రాజెక్టు విషయంలో కూర్చుని మాట్లాడుకుంటే ఇప్పుడు ఈ వివాదం ఉండేది కాదన్నారు. కేంద్రానికి పీఎఫ్ఆర్ ఇచ్చే ముందే తెలంగాణతో ఏపీ చర్చించి ఉంటే సమస్య ఉండేది కాదన్నారు. జూన్ 23 తెలంగాణ కేబినెట్ సమావేశం నిర్వహించి, మంత్రులతో ఈ వ్యవహారాన్ని చర్చిస్తామని అన్నారు. కేబినెట్ భేటీ అనంతరం ఏపీని బనకచర్లపై చర్చలకు ఆహ్వానిస్తామని అన్నారు. కావాలంటే ఏపీ సీఎం చంద్రబాబును నేనే స్వయంగా మీటింగ్ కు ఆహ్వానిస్తామని తెలిపారు. ఎవరి ప్రయోజనాల కోసమో తమ రాష్ట్ర హక్కులను వదిలేసుకోబోమని సీఎం రేవంత్ రెడ్డి మరోసారి స్పష్టం చేశారుగోదావరి - బనకచర్ల ప్రాజెక్టుకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుతో చర్చలు జరిపేందుకు తాము సిద్ధంగా ఉన్నామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఎవరితోనూ వివాదాలు కోరుకోవడం లేదని, అయితే తెలంగాణ హక్కులను మాత్రం వదులుకునే ప్రసక్తే లేదని ఆయన తేల్చిచెప్పారు. శుక్రవారం ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన రేవంత్ రెడ్డి, పలు కీలక అంశాలపై తన అభిప్రాయాలను పంచుకున్నారు. బనకచర్ల ప్రాజెక్టు విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తొలుత తెలంగాణను సంప్రదించకుండా నేరుగా కేంద్ర ప్రభుత్వానికి ప్రాథమిక సాధ్యసాధ్యాల నివేదిక (పీఎఫ్ఆర్) సమర్పించడమే ప్రస్తుత వివాదానికి మూలకారణమని రేవంత్ రెడ్డి అన్నారు. "పీఎఫ్ఆర్ ఇచ్చే ముందే మాతో చర్చించి ఉంటే ఈ వివాదం ఉండేది కాదు. కేంద్రానికి ఏపీ నివేదిక ఇవ్వగానే, కేంద్రం కూడా అన్ని రకాల చర్యలకు సిద్ధమవుతోంది" అని ఆయన వివరించారు. ఈ అంశంపై చర్చించేందుకు తమకు ఎలాంటి బేషజాలు లేవని, ఇద్దరు ముఖ్యమంత్రులు కూర్చుని ప్రాజెక్టుల వారీగా సమస్యలపై మాట్లాడుకుందామని ఆయన సూచించారు. "ఒక రోజు కాదు, అవసరమైతే నాలుగు రోజులైనా చర్చిద్దాం. రాష్ట్రాల మధ్య జలవివాదాలు చర్చల ద్వారానే పరిష్కారమవుతాయి. న్యాయ, సాంకేతిక అంశాలను పరిశీలిద్దాం" అని రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ నెల 23న తెలంగాణ రాష్ట్ర కేబినెట్ సమావేశం జరగనుందని, ఈ భేటీలో బనకచర్ల అంశంపై సమగ్రంగా చర్చించిన తర్వాత, ఆంధ్రప్రదేశ్‌ను అధికారికంగా చర్చలకు ఆహ్వానిస్తామని ముఖ్యమంత్రి వెల్లడించారు. "ఒక అడుగు ముందుకేసి మేమే ఏపీని చర్చలకు పిలుస్తాం. తెలుగువారి మధ్య అనవసరమైన సమస్యలు ఉండొద్దు. పైన, కింద ఉన్న రాష్ట్రాలతో వివాదం కోరుకోవట్లేదు" అని ఆయన అన్నారు. విభజన చట్టంలోని అంశాలను పరిష్కరించుకునేందుకు ఇప్పటికే అధికారులు, మంత్రుల స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేశామని గుర్తుచేశారు. ఈ సందర్భంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై రేవంత్ రెడ్డి తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. కృష్ణా, గోదావరి జలాల విషయంలో గత ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, తెలంగాణ హక్కులను ఆంధ్రప్రదేశ్‌కు ధారాదత్తం చేసిందని ఆరోపించారు. "నీళ్లు, నిధుల పేరిట బీఆర్ఎస్ నేతలు మోసపూరిత సెంటిమెంట్‌ను అడ్డుపెట్టుకున్నారు. రాయలసీమను రత్నాలసీమ చేస్తానని కేసీఆర్ అన్నారు. గోదావరి జలాలను ఏపీ ఉపయోగించుకుంటే తప్పేంటని కూడా గతంలో వ్యాఖ్యానించారు. కృష్ణా, గోదావరి జలాలపై తెలంగాణ హక్కులను ఏపీకి రాసిచ్చింది కేసీఆర్, హరీశ్ రావులే" అని రేవంత్ రెడ్డి ఆరోపించారు. తాను కృష్ణా జలాల్లో 500 టీఎంసీలకు బ్లాంకెట్ ఎన్ఓసీ అడిగితే మాజీ మంత్రి హరీశ్ రావు తప్పుపడుతున్నారని, ఆయన వాదనలో పసలేదని అన్నారు. 2023లో కేంద్రానికి హరీశ్ రావు రాసిన లేఖలో కేవలం 405 టీఎంసీలు మాత్రమే తెలంగాణకు అడిగారని గుర్తుచేశారు. "విభజన చట్టంలో పోలవరానికి మాత్రమే అనుమతి ఉంది.

# యోగా డే ఘన విజయంపై సీఎం చంద్రబాబు సమీక్ష..

నెలకొల్పడం సంతోషకరమని అన్నారు. ప్రజల సహకారంతోనే యోగాంధ్రను విజయవంతం చేశామని అందుకు ప్రకృతి కూడా సహరించిందని తెలిపారు. సూర్య నమస్కారాతో గిరిజన బిడ్డలు చరిత్ర సృష్టించారని.. యోగాంధ్ర సూపర్ హిట్ అయిందని అన్నారు. ఇవాళ్టి కార్యక్రమంలో 3.3 లక్షల మంది పాల్గొన్నారని తెలిపారు. యోగాను విశ్వవ్యాప్తం చేయడంలో ప్రధాని నరేంద్ర మోడీ కృషి ఫలించిందని అన్నారు. యోగా అందరికీ అవసరం అనే భావన తీసుకొచ్చింది మోడీనే అని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో 11వ యోగా డే విశాఖ డిక్లరేషన్ తీసుకొస్తామని.. యోగా పరిషత్‌ను ఏర్పాటు చేస్తామని, ఆరోగ్యానికి యోగానే గేమ్ ఛేంజర్ అని సీఎం చంద్రబాబు అన్నారు. ప్రకృతి విపత్తులు ఎప్పుడూ చెప్పి రావని.. హుద్ హుద్ తుఫాన్ సమయంలో ప్రభుత్వంలో ఉన్న తాము యుద్ధ ప్రాతిపదికన పని చేశామని అన్నారు. విశాఖకు తనకు ప్రత్యేక అనుబంధం ఉందని.. మంచి పని చేస్తే ఇక్కడి ప్రజలు ఎప్పటికీ గుర్తు పెట్టుకుంటారని వ్యాఖ్యానించారు. యోగా డే వేడులకు ఒక్క పిలుపునిస్తే.. లక్షల్లో జనం తరలివచ్చారని అన్నారు. విశాఖ ప్రజలది పాజిటివ్ థింకింగ్ అని.. సమైక్యతా భావం ఎక్కువని కితాబిచ్చారు. కొంతమంది నాయకుల గురించి ఆలోచించడంతో సమయం వృథా అంటూ జగన్‌ను ఉద్దేశించి సెటైర్లు వేశారు. విశాఖ రైల్వే జోన్ సరైన సమయంలో ట్రాక్‌లోకి వచ్చిందని గుర్తు చేశారు. చాలా కార్పొరేట్ కంపెనీలు క్యూ కడుతుండటం ఆనందదాయకమని అన్నారు. ఏపీ గేమ్ ఛేంజర్ పోలవరం ప్రాజెక్ట్ పనులు పరుగులు పెడుతున్నాయని సీఎం చంద్రబాబు అన్నారు. విశాఖ మెట్రో పనులు కూడా త్వరలోనే మొదలు కాబోతున్నాయని.. ముంబై నమూనాలో విశాఖ అభివృద్ధి పనులు చేపడుతామని స్పష్టం చేశారు. విశాఖ అభివృద్ధి కోసం ప్రత్యేక విజన్ తయారు చేశామని, 4 ఉమ్మడి జిల్లాలకు ఎకనమిక్ కారిడార్ ఏర్పాటు చేస్తామన్నారు. అందుకు ఓ ప్రత్యేక సంస్థను అభివృద్ధి సంస్థను తీసుకొస్తామని అన్నారు. నీతి ఆయోగ్ విజన్ డాక్యుమెంట్ కూడా విడుదల చేస్తామని తెలిపారు. అమరావతితో పాటు రాయలసీమను కూడా ఎకనామిక్ కారిడార్‌లుగా మారుస్తామని సీఎం చంద్రబాబు అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమాలు విజయవంతంగా ముగిసిన నేపథ్యంలో సీఎం చంద్రబాబు విశాఖపట్నం కలెక్టర్ కార్యాలయంలో మంత్రులు, అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ముఖ్యంగా విశాఖపట్నంతో పాటు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో యోగా దినోత్సవం జరిగిన తీరుపై ఈ సమావేశంలో చర్చించారు. యోగా దినోత్సవం ఇంతటి ఘన విజయం సాధించడం పట్ల సీఎం చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. ప్రజల సహకారం, వారి క్రియాశీల భాగస్వామ్యం, అన్ని ప్రభుత్వ విభాగాల సమన్వయంతోనే ఇది సాధ్యమైందని పేర్కొన్నారు. ఇలాంటి ఒక మంచి కార్యక్రమంలో ఇది గొప్ప ముందడుగు అని ఆయన వ్యాఖ్యానించారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విజయవంతం చేయడంలోనూ, పలు ప్రపంచ రికార్డులు సాధించడంలోనూ కీలక పాత్ర పోషించిన మంత్రులు, శాసనసభ్యులు, ప్రభుత్వ ఉద్యోగులు, అధికారులను సీఎం చంద్రబాబు ప్రత్యేకంగా అభినందించారు. మంత్రులు, ఎమ్మెల్యేలు ఎంతో బాధ్యతాయుతంగా వ్యవహరించి కార్యక్రమాలను విజయవంతం చేసిన తీరును ఆయన ప్రశంసించారు. యోగా దినోత్సవం రోజున అర్ధరాత్రి 2 గంటల నుంచే ప్రజలు కార్యక్రమ స్థలాలకు తరలిరావడం తమను ఆశ్చర్యానికి గురిచేసిందని అధికారులు తెలిపారు. ముఖ్యంగా విశాఖపట్నంలో నిర్వహించిన ప్రధాన కార్యక్రమంలో 3 లక్షల మందికి పైగా ప్రజలు ఉత్సాహంగా యోగా సాధనలో పాల్గొనడంపై ముఖ్యమంత్రి సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న వారి సంఖ్యను కచ్చితంగా లెక్కించేందుకు ప్రవేశపెట్టిన క్యూఆర్ కోడ్ స్కానింగ్ విధానం అద్భుతమైన ఫలితాలను ఇచ్చిందని మంత్రులు ముఖ్యమంత్రికి వివరించారు. ఈ సాంకేతిక పరిజ్ఞానంతో హాజరు లెక్కింపు పక్కాగా జరిగిందని వారు తెలిపారు. ఇస్తే చాలంటూ తెలంగాణకు ద్రోహం చేస్తున్నారని ధ్వజమెత్తారు. కేబినెట్ సమావేశం ఏర్పాటు, చంద్రబాబుతో చర్చల ప్రతిపాదన ముందే కుదుర్చుకున్న ఫిక్సింగ్‌లో భాగమని స్పష్టమైందన్నారు. దిల్లీలో సీఎం రేవంత్‌రెడ్డి చిట్‌చాట్ సందర్భంగా బనకచర్లపై చేసిన వ్యాఖ్యలపై హరీశ్‌రావు స్పందించారు. "గోదావరిలో తెలంగాణకు ఇప్పటికే ఇచ్చిన జీవోల ఆధారంగా 968 టీఎంసీల హక్కుతోపాటు సముద్రంలో కలుస్తున్న 3000 టీఎంసీల్లో 1950 టీఎంసీలు ఇవ్వాలని కేసీఆర్ కోరారు. మొత్తం 2918 టీఎంసీలు కేసీఆర్ అడిగితే.. రేవంత్‌రెడ్డి 1000టీఎంసీలతో సరిపెట్టాలనుకుంటున్నారు. అపెక్స్ కౌన్సిల్‌ను డిమాండ్ చేయకపోవడం, చంద్రబాబుతో చర్చలు చేస్తామనడం వెనుక మర్మమేమిటో? ఇది చంద్రబాబుకు గురుదక్షిణగా భావించాలా? కృష్ణా జలాల్లో 299 టీఎంసీలకే భారాస ప్రభుత్వం ఒప్పుకొన్నట్లు రేవంత్‌రెడ్డి చేస్తోన్న దుష్ప్రచారాన్ని ఖండిస్తున్నా. సమైక్య రాష్ట్రంలో కాంగ్రెస్, తెదేపా పాలనలో తెలంగాణలో కృష్ణా నదిపై 299 టీఎంసీల మేరకే నిర్మిస్తున్న ప్రాజెక్టులు ఉండటంతో అంతే వాటా మనకు పరిమితమైంది. ట్రైబ్యునల్ తుది అవార్డు వచ్చే వరకు 299 టీఎంసీలు సరిపోవని, ఉమ్మడి రాష్ట్ర వాటాలో సగం 405 టీఎంసీలు తాత్కాలికంగా కేటాయించాలని నాడు డిమాండ్ చేశాం. కేసీఆర్ సెక్షన్ 3 ప్రకారం కొత్త టర్మ్స్ ఆఫ్ రెఫరెన్స్‌తో కృష్ణా ట్రైబ్యునల్ ముందు వాదనలు వినిపించే అవకాశాన్ని సాధించారు. 763 టీఎంసీలు తెలంగాణకు కేటాయించాలని అఫిడవిట్ వేశాం. ే

# మోడీ మెప్పు కోసం ఇంత దిగజారుడు తనమా?

యోగాంధ్ర గిన్నిస్ రికార్డుల కోసం పసి బిడ్డలను అవస్థలు పెడతారా? తిండి తిప్పలు లేకుండా కడుపులు మార్చుతారా? వేలమంది బిడ్డలను రూముల్లో వేసి కుక్కుతారా? వాళ్లను పిల్లలు అనుకున్నారా.. గొర్రెలనుకున్నారా? ఆ బిడ్డలు గిరిజన బిడ్డలనే కదా ఈ ప్రభుత్వానికి చిన్నచూపు. ఏం చేసినా నోరు మెదపరనే కదా ఈ నిర్లక్ష్యం. మోడీ మెప్పు కోసం ఇంత దిగజారుడు తనమా?. కూటమి ప్రభుత్వానికి ఇది నిజంగా సిగ్గుచేటు. గిన్నిస్ రికార్డ్ యోగాంధ్రకు కాదు.. 27 వేల మంది గిరిజన విద్యార్థులకు ఆకలి కేకలు పెట్టించినందుకు ఇవ్వాలి. ఇక హంతకులు శ్రీరంగ నీతులు చెప్తే ఎలా ఉంటుందో ఇవాళ మోడీ ని చూస్తే అర్థమవుతుంది. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రాణం తీస్తూ, కార్మికుల పొట్ట కొడుతూ, మానసిక క్షోభకు గురి చేస్తూ, ఆరోగ్యం కోసం యోగా చేయమని అదే విశాఖలో మోడీ చెప్పడం విడ్డూరం. 6 నెలల్లో 2 సార్లు విశాఖలో పర్యటించిన మోడీకి స్టీల్ ప్లాంట్ సమస్య కనిపించదు. కార్మికుల ఆవేదన వినిపించదు. ఆదుకుంటామని, ప్రైవేటీకరణ లేదని చెప్పే దమ్ము బీజేపీకి లేదు. విభజన హామీలపై ఆంధ్ర రాష్ట్ర ప్రజల గుండెలు మండిపోతుంటే, రూ. 10 లక్షల కోట్ల అప్పుల్లో ఉన్న రాష్ట్రంలో రూ.300 కోట్లు ఖర్చు పెట్టి యోగాంధ్ర చేయమని ఎవరడిగారు? చేసిన మోసాలు చాలవన్నట్లు ఏ మొహం పెటుకొని మోడీ రాష్ట్రానికి వచ్చారు? విభజన హామీలు ఏమయ్యాయి? తిరుపతి వేదికగా హామీలు ఇచ్చి పదేళ్లు దాటింది. ప్రత్యేక హోదా హామీ ఇచ్చారు. ఢిల్లీని తలదన్నే రాజధాని అన్నారు. పోలవరం నిర్మించే బాధ్యత నాదే అంటూ గొప్పలు చెప్పారు. సైలెంట్‌గా హోదా అటకెక్కించారు. ఎత్తు తగ్గించి పోలవరం ప్రాజెక్ట్‌ను ముంచారు. రాజధానికి రూ.15 వేల కోట్లు అప్పు రూపంలో ఇచ్చి చేతులు దులుపుకున్నారు. వెనుకబడిన ప్రాంతాలకు ప్యాకేజీ లేదు. ఇండస్ట్రియల్ కారిడార్లు కట్టనేలేదు. ఇలా చెప్పుకుంటూ పోతే విభజన హామీలపై మోడీ మోసాలు రాస్తే రామాయణం.. వింటే మహాభారతం. సక్రమ, అక్రమ పొత్తులు, దత్తపుత్రుల అండదండలు ఉన్నంత కాలం రాష్ట్రంలో మోడీ ఆడింది ఆట.. పాడింది పాట' అని ఎక్స్ వేదికగా వైఎస్ షర్మిల సంచలన ట్వీట్ పెట్టారు. హైదరాబాద్ అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఆర్థిక అభివృద్ధితో పాటు మానవీయ కోణాన్ని జోడిస్తూ తెలంగాణ రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం అభివృద్ధికి ఓ కొత్త నిర్వచనాన్ని రచిస్తుందని ఆయన స్పష్టం చేశారు. హైదరాబాదు మైండ్ స్పేస్ లోని ద వెస్టిస్ హోటల్ లో అసోచామ్ సదరన్ కౌన్సిల్ సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరై డిప్యూటీ సీఎం భట్టి ప్రసంగించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక క్రమశిక్షణ, సామాజిక, పర్యావరణ బాధ్యత లతో కూడిన తెలంగాణను నిర్మించేందుకు యావత్ క్యాబినెట్ కట్టుబడి పని చేస్తోందన్నారు. మనం ఇప్పుడు అపార వనరులు ఉన్నా కానీ అసమానతల ప్రపంచంలోనే జీవిస్తున్నామన్నారు. ఇప్పటికే " ట్రికిల్ డౌన్ " ఆర్థిక వ్యవస్థలు పనిచేయలేవని స్పష్టం అయ్యిందన్నారు. ఆర్థిక వృద్ధి సామాజిక న్యాయం పునాదిపై నిలవాలన్నది కాంగ్రెస్ పార్టీ మూల సిద్ధాంతం అని, తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఆ సిద్ధాంతానికి కట్టుబడి పని స్పష్టం చేశారు. పారిశ్రామికవేత్తల చర్యలు దానం కోసం కాకుండా బాధ్యత కోసం అనుకోండని, మీ పని ప్రశంసల కోసం కాదు సామాజిక మార్పు కోసం అని భావించాలని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. మనందరి ప్రయత్నం సంస్థల నిర్మాణం కోసం మాత్రమే కాకుండా సమాజాల శ్రేయస్సు కోసం కూడా పనిచేయాలని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. కార్పొరేట్ సంస్థలు సీఎస్?ఆర్? నిధులు ఖర్చు చేసేందుకు తెలంగాణ రాష్ట్రం సరైన వేదిక అన్నారు. ఈ రాష్ట్రంలో వారు అనుకున్న లక్ష్యాలను నూటికి నూరు శాతం నెరవేర్చడమే కాదు, ప్రతి పైసాను పారదర్శకంగా ఖర్చు చేసేందుకు అవకాశం ఉందని అన్నారు. ఈ క్రమంలో దేశవ్యాప్తంగా ఉన్న కార్పొరేట్ సంస్థలు తెలంగాణ రాష్ట్రంలో సీఎస్?ఆర్? నిధులు ఖర్చు చేయాలని పిలుపునిచ్చారు. పెట్టుబడులకు తెలంగాణ రాష్ట్రం అనువైన ప్రాంతం అన్నారు. ఇక్కడ అనుకూలమైన, అందరికీ సరిపోయే వాతావరణం ఉందని, ఎక్కడా భాషా సమస్య లేదన్నారు.

# చంద్రబాబు ముఖంలో అదే క్రూరత్వం, కుటిలత్వం

వైఎస్సార్‌సీపీ స్టేట్ కో ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. యోగా డే పేరుతో చంద్రబాబు నాటకాలు ఆడుతున్నారంటూ.. మధ్యాహ్నం తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో సజ్జల మీడియాతో మాట్లాడారు. కూటమి పాలనలో రైతులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. మామిడి రైలు సమస్యలు ప్రభుత్వానికి పట్టడం లేదు. చంద్రబాబు తీరుతో తీరుతో ఆక్వా రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఏ ఒక్క పంటకూ గిట్టుబాటు ధర లేకుండా పోయింది. రైతుల సంక్షేమం కోసం చంద్రబాబు ఒక్క మంచి పని అయినా చేశారా?. చివరకు సమస్యలపై కేంద్రాన్ని నిలదీసేందుకు ఆయనకు ఢిల్లీకి వెళ్లే ఓపిక కూడా లేకుండా పోయింది. సీఎంగా చంద్రబాబు పని అయిపోయింది. జగన్ మొన్నీమధ్యే వెళ్లి వచ్చాక కేంద్ర మంత్రి వెళ్లి పొగాకు రైతులను కలిశారు. గతంలో గిట్టుబాటు ధరలు లేకపోతే జగన్ పిలిచి చర్చలు జరిపేవారు. గిట్టుబాటు ధర వచ్చేదాకా చేయాల్సిందంతా చేసేవారు. కానీ, ఈ ప్రభుత్వానికి రైతుల సమస్యలు పట్టడం లేదు. కేవలం మీడియా హైప్‌తోనే చంద్రబాబు పాలన కొనసాగిస్తున్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు లేవు. కూటమి పాలనలో వీధుల్లోనే గంజాయి అమ్ముతున్నారు. కుప్పంలో జరిగే అరాచకాలు చంద్రబాబుకి కనిపించడం లేదా?. పోలీసుల వ్యవస్థను భ్రష్టు పట్టించారు. అమాయకులపై, వైఎస్సార్‌సీపీ శ్రేణులపై పోలీసులు తమ ప్రతాపం చూపిస్తున్నారు. తప్పుడు కేసులు పెట్టి వైఎస్సార్‌సీపీ శ్రేణుల్ని ఇబ్బంది పెడుతున్నారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే బెదిరింపులకు దిగుతున్నారు. హిప్నటిస్ట్ తరహాలో చంద్రబాబు ప్రవర్తన ఉంటోంది. చంద్రబాబు తాను చేసే తప్పులను ఎదుటి వారిపై నెడతారు. ఇప్పుడు రాష్ట్రంలో ఏది జరిగినా జగన్‌పై నెపం వేసే ప్రయత్నం చంద్రబాబు చేస్తున్నారు. యోగా డే పేరుతో తండ్రీకొడుకులు డ్రామాలు చేస్తున్నారు. యోగా బాగా అలవాటు ఉండేవారికి స్థితప్రజ్ఞత? కనిపిస్తుంది. కానీ, చంద్రబాబు మోహంలో అదే క్రూరత్వం, కుటిలత్వం కనిపిస్తున్నాయి. చంద్రబాబు ఏడాది పాలనంతా డొల్లా. ఆయనకు అధికారం అంటే బాధ్యత లేదు. లేని స్కాం పేరు చెప్పి డ్రామా చేస్తున్నారు. ఐదేళ్ల లిక్కర్‌స్కాం పేరుతో కథ నడిపిస్తారు. వైఎస్సార్‌సీపీ హయాంలో మద్యం మద్యం అమ్మకాల ద్వారా ప్రభుత్వానికి ఆదాయం పెరిగింది. చంద్రబాబు పాలనలో అన్ని వ్యవస్థలు విఫలం అయ్యాయి. ఆయన అధికారంలో వచ్చాక అనేక పథకాలకు కోత పట్టారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలపై ప్రజలు తప్పకుండా చంద్రబాబుని నిలదీస్తారు. వైఎస్సార్‌సీపీ వేసిన ప్రశ్నలకు చంద్రబాబు సమాధానం చెప్పడం లేదు. చంద్రబాబుకి అసలు పరిపక్వతే లేదు. ప్రెస్ మీట్‌లో జగన్ అడిగిన ప్రశ్నలకు బాబు సమాధానం ఇవ్వడం లేదు. భూస్థాపితం చేస్తారట.. తాట తీస్తారట.. ఇవేనా ఆయన ఇచ్చే సమాధానాలు. రప్పా రప్పా ఫ్లకార్డులపై నానా రాద్ధాంతం చేస్తున్నారు. ఆ ఫ్లకార్డు పట్టుకుంది టీడీపీ కార్యకర్తే. పవన్ కల్యాణ్ ఎక్కడ? రాష్ట్రంలో ఆయన ఎక్కడా కనిపించడం లేదు. వైఎస్సార్‌సీపీ హయాంలో వైఎస్ జగన్ నిబద్ధతతో ఇచ్చిన హామీలు అమలు చేశారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చాక లక్షా 67 వేల కోట్లు అప్పు చేశారు. ఎన్నికల సమయంలో బాబు ష్యూరిటీ.. భవిష్యత్తు గ్యారెంటీ పేరుతో ఇంటింటికీ బాండ్లు పంపిణీ చేశారు. ఇప్పుడది చంద్రబాబు షూరిటీ.. మోసం గ్యారెంటీ అయ్యింది. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్నారు. ఆ హామీలు అమలు చేసేదాకా ప్రజల తరఫున వైఎస్సార్‌సీపీ ప్రశ్నిస్తూనే.. పోరాడుతూనే ఉంటుంది అని సజ్జల ఉద్ఘాటించారు. నడిచే వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా బహిరంగ సభలో ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. విపక్ష రాష్ట్రీయ జనతాదళ్(ఆర్జేడీ), కాంగ్రెస్‌లపై విరుచుకుపడ్డారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ను ఆర్జేడీ అవమానించిందని ఆరోపించారు. వారసత్వ రాజకీయాలను అంబేద్కర్ వ్యతిరేకించారని గుర్తుచేశారు. అందుకే అంబేద్కర్ అంటే ఆర్జేడీ, దాని మిత్రపక్షాలకు ఇష్టం లేదన్నారు. బాబాసాహెబ్ చిత్రపటాన్ని ఆర్జేడీ నేతలు పాదాలతో తొక్కేశారని, దీనిపై క్షమాపణ చెప్పాలని ప్రజలు డిమాండ్ చేస్తే ఏమాత్రం స్పందించలేదని మండిపడ్డారు. అంబేద్కర్ కంటే తామే గొప్పవాళ్లమని ఆర్జేడీ-కాంగ్రెస్ నాయకులు అహంకారం ప్రదర్శిస్తున్నారని విమర్శించారు.

# మా గ్రామస్తుల జీవితాలను బుగ్గ పాలు చేయొద్దు

క్వారీ పేలుడు పదార్థాల గిడ్డంగి అనుమతులు రద్దు చేయరా..
ఫిర్యాదు దారులకు తెలియకుండా పరిశీలించినట్లుగా అధికారులు నివేదికలా
తప్పుడు నివేదికలు ఇచ్చి గిడ్డంగి యజమాని కొమ్ముకాస్తున్న అధికారులు
స్వచ్ఛమైన దర్యాప్తు చేపట్టాలంటున్న గ్రామస్తులు.
లేకుంటే కోర్టును ఆశ్రయిస్తామన్న ఫిర్యాదుదారులు.






**వేపాడ జూన్ 22 (అఖండ భూమి న్యూస్):** (రాతి క్వారీల బ్లాస్టింగ్ పేలుడు పదార్థాల నిల్వ గిడ్డంగికి జనావాసాల మధ్య గ్రామానికి అతి సమీపంలో నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు ఇచ్చి మా గ్రామస్తులు, పశువుల కల్లాల రైతులు, చుట్టుపక్కల వ్యవసాయ రైతుల జీవితాలను బుగ్గ పాలు చేయొద్దంటూ చామలాదేవి అగ్రహారం గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు.) మండలంలోని చామలాదేవి అగ్రహారం రెవిన్యూ లో సర్వే నంబర్ 4లో నిర్మించిన బ్లాస్టింగ్ పేలుడు పదార్థాల గిడ్డంగికి అనుమతులు రద్దు చేయాలని కలెక్టర్ గ్రీవెన్స్ లో గ్రామస్తులు, రైతులు,ఫిర్యాదులు చేయగా అధికారులు ఫిర్యాదు దారులకు తెలియకుండా పరిశీలించినట్లు ప్రస్తుతం అధికారి పార్టీ నాయకులకు తలొగ్గి గిడ్డంగి యజమానికి అనుకూలంగా నివేదికలు ఇచ్చినట్లు తెలుస్తోందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కలెక్టర్ గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేసిన వెంటనే జిల్లా కలెక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్పందించి తహసిల్దార్ జె. రాములమ్మకు గిడ్డంగి సీజ్ చేసి చర్యలు తీసుకోమని ఆదేశించారు. అలాగే జిల్లా ఆర్డీఓ దాట్ల కీర్తి గిడ్డంగి పరిశీలనకు వచ్చి పరిశీలిస్తుండగా ఆర్డిఓ వచ్చిన విషయం తెలుసుకొని గ్రామస్తులు గిడ్డంగి దగ్గర చేరుకొని ఆమె దృష్టికి తీసుకెళ్లగా గిడ్డంగి నుండి గ్రామానికి గల దూరం ఎంత అన్నది గూగుల్ సర్వే చేయించి నివేదిక ఇవ్వాలని రెవిన్యూ అధికారులకి ఆదేశించి వెళ్లిపోయారు. అలాగే శృంగవరపుకోట రూరల్ సీఐ పి. అప్పలనాయుడు ఫిర్యాదు దారులకు తెలియకుండా పరిశీలించినట్లు నివేదిక ఇచ్చినట్లు తెలుస్తోంది.కనీసం అధికారులు ఫిర్యాదు దారులకు తెలియకుండా పరిశీలనకు రావడం ఏంటి యజమానికి కొమ్ముకాస్తున్నారా ప్రజల ప్రాణాలు అధికారులకు అవసరం లేదా అని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే రాతి క్వారీలలో బ్లాస్టింగ్ పేలుళ్లకు గృహాలు బీటలు వారి భూకంపం సృష్టిస్తుంటే అవి చాలదన్నట్లు పేలుడు పదార్థాల గిడ్డంగులకు అనుమతులు ఇవ్వడం ఎంతవరకు న్యాయమో వారికే తెలియాలని, అలాగే మండలంలో ఇదివరకే ఒక గిడ్డంగికి అనుమతులు ఇచ్చి ఉన్నారని, అలాగే ఇదే గిడ్డంగి సమీపంలో వావిలపాడు రెవిన్యూలో పేలుడు పదార్థాలు గిడ్డంగి నిర్మిస్తే దానికి అనుమతులు రద్దు చేసిన విషయం అధికారులు తెలుసుకోవాలని, అది చాలదన్నట్లు ఇంకా మా గ్రామానికి సమీపంలో ఈ గిడ్డంగి నిర్మిస్తే దీనికి ఎలా అనుమతులు ఇస్తారని చామలాదేవి అగ్రహారం గ్రామస్తులు వావిలపాడు వ్యవసాయ రైతులు మండిపడుతున్నారు.నిబంధనలకు విరుద్ధంగా గ్రామానికి 500 మీటర్ల దూరం కూడా లేని విధంగా గిడ్డంగి నిర్మిస్తే ఎటువంటి పరిశీలన లేకుండా అనుమతులు ఇచ్చి అధికారులు గిడ్డంగి యజమానితో కుమ్మక్కై అన్ని అనుమతులు ఉన్నాయని చెప్పి పేలుడు పదార్థాలకు ఎలా అనుమతిస్తారని, ఈ విషయమై జిల్లా అధికారులు స్వచ్ఛమైన దర్యాప్తు చేపట్టి గిడ్డంగి అనుమతులను రద్దు చేయకపోతే గ్రామస్తులం ఫిర్యాదుదారులం ధర్నా చేపట్టడంతో పాటు కోర్టును ఆశ్రయిస్తామని అంటున్నారు

## తోలంగూడ, కోసంగూడ,కుమ్మీరికి వలస
# ఈ నట్ గూడ లకు రోడ్డు ఎప్పుడు వేస్తారు



సీపీఎం జిల్లా కార్యదర్శి కొల్లి గంగు నాయుడు సూటి ప్రశ్న

**పార్వతీపురం మన్యం జిల్లా ప్రతినిధి జూన్ 22 (అఖండ భూమి న్యూస్):** దత్తి మహేశ్వరరావు కురుపాం మండలం వబ్బంగి పంచాయతీలో కొండలపై ఉన్న గ్రామంలు తోలంగూడ , కోసం గూడ, కుమ్బిరికి వలస, ఈనట్ గూడ,కోసం గూడా లకు గత 30 ఏళ్లుగా రోడ్డు వేయండి బాబోయ్ అని గిరిజనులు అనేక సందర్భాల్లో మొరపెట్టుకున్న ఏ ప్రభుత్వం ఇంతవరకు రోడ్డు వేయలేదని ఈ గిరిజన గ్రామాలకు రోడ్లు ఎప్పుడు వేస్తారని సిపిఎం పార్టీ మన్యం జిల్లా కార్యదర్శి కొల్లి గంగునాయుడు ప్రశ్నించారు తొలింగూడ వచ్చిన ఆయన గిరిజనులతో రోడ్డుపై నిరసన తెలియజేశారు ఈ సందర్భంగా గంగు నాయుడు మాట్లాడుతూ గత ప్రభుత్వం ఈ ప్రాంతాన్ని నిర్లక్ష్యం చేసిందని మన గిరిజన బిడ్డ తోయక జగదీశ్వరి మన కష్టాలు తీరుస్తుందని ఓట్లేసి గెలిపిస్తే కూటమి ప్రభుత్వం కనీసం పట్టించుకోవడంలేదని అన్నారు అలాగే పవన్ కళ్యాణ్ గారు అటు పాడేరు ప్రాంతంలో ఇటు సాలూరు మన్యం ప్రాంతంలో పర్యటన చేసి కొన్ని గ్రామాల రోడ్లు ప్రారంభించి మొత్తం గిరిజన గ్రామాలకు రోడ్లు వేయిస్తానని హామీలు ఇచ్చారని ఇంతవరకు ఆ హామీలు నెరవేరలేదని అన్నారు గిరిజన గ్రామాల్లో ఇప్పటికి కూడా రోడ్లు లేక డోలిమోతుల తప్పడం లేదని, గిరిజనులు అటవి ఉత్పత్తులు అమ్ముకోవాలన్న, నిత్యావసర వస్తువులు తెచ్చుకోవాలన్న తీవ్ర ఇబ్బందులు కు గురవుతున్నారు అని వారి పంటలు కు గిట్టు బాటు దర లు రావడం లేదని అన్నారు . అమరావతి రాజధానిలో వేలకోట్ల రూపాయలు తెచ్చి యుద్ధ ప్రాతిపదికన రోడ్లు వేసి అభివృద్ధి చేస్తున్న కూటమి ప్రభుత్వం గిరిజన గ్రామాలకు మాత్రం రోడ్లు వేయడానికి నిర్లక్ష్యం వహిస్తుందని అంటే అమరావతిలో తిరిగిన వారు విలువైన వార గిరిజనుల కారా అని ప్రశ్నించారు. పెత్తందారులున్న గ్రామాలకు మాత్రం ఒకే గ్రామానికి రెండేసి రోడ్లు వేస్తున్నారని గిరిజనులను చులకనగా చూస్తున్నారని అన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు స్పందించి రోడ్లు వెయ్యక పోతే ఈ రోడ్లు కోసం దశలవారీ పోరాటం చేస్తామని అన్నారు .కలెక్టర్ మెమోరాండాలు గతంలో ఇచ్చామని ఇక మెమోరాండాలు ఇవ్వడం జరగదని గిరిజనులు పోరాటాలు కు సిద్ధమవుతున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల నాయకులు ఎం .అడ్డమేశ్వరరావు , బిద్దిక భాస్కర్ రావు గ్రామాల గిరిజనులు పాల్గొన్నారు

# జూలై 7న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి




ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు చంద్రస్వామి పిలుపు...

**(ఆలేరు జూన్ 22 (అఖండ భూమి న్యూస్):** ఈ దేశంలోనే కుల వ్యవస్థలో అనగారిపోయిన కులాలను సామాజిక చైతన్యం వైపు నడిపించేందుకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ నేతృత్వంలో ఏర్పాటు చేసిన ఎమ్మార్పీఎస్ ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ సాధించి అనగారిన వర్గాలకు మెరుగైన అవకాశాలు కల్పించేందుకు ఏర్పాటుచేసిన ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం అయిన జులై 7న అణగారిన వర్గాలు ఐక్యమై వాడవాడలా విజయవంతం చేసేందుకు ముందుకు రావాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు, ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ, జాతీయ నాయకులు మంద శంకర్ మాదిగలు పిలుపునిచ్చారు. ఆదివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మున్సిపాలిటీ పరిధిలోని యాదగిరి పల్లి లో ఏర్పాటు చేసిన సమావేశానికి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఆకారం లక్ష్మీనారాయణ మాదిగ ఆధ్వర్యంలో జరగగా వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ మొదలుపెట్టిన ఎమ్మార్పీఎస్ ఉద్యమ ప్రభావం కనకరిన అన్ని కులాలలో సామాజిక చైతన్యాన్ని రగిలించిదని చేశారు. ప్రతి కులం తమ అస్తిత్వాన్ని చాటుకోవడానికి, సంఘాలను ఏర్పాటు చేసుకొని పోరాట బాటలోకి వచ్చేందుకు ఎమ్మార్పీఎస్ ఎంతగానో ప్రేరణ కలిగించిందని చెప్పారు. అనగారిన వర్గాలకు రావాల్సిన ప్రోత్సాహాన్ని, సహకారాన్ని మందకృష్ణ మాదిగ అందించి ముందుకు కదిలించారని తెలిపారు. మంద కృష్ణ మాదిగ కేవలం ఎమ్మార్పీఎస్ ఏర్పాటు మాత్రమే చేయకుండా అనగారిన అన్ని కులాల సంక్షేమం కోసం కృషి చేశారని అన్నారు. ఆ పోరాటాలలో భాగమే ఆరోగ్యశ్రీ, ఆసరా పెన్షన్లు, రేషన్ బియ్యం పెంపు, తెలంగాణ అమరవీరుల కుటుంబాలకు ఉద్యోగ అవకాశాలు, మహిళల కోసం ఫాస్ట్ ట్రాక్ కోర్టులు మొదలైనవి సాధించారని వివరించారు. అడగాలిన అన్ని కులాల కోసం కృషిచేసిన మందకృష్ణ మాదిగ కేంద్ర బృందూగా నిలిచారని కొనియాడారు. మందకృష్ణ మాదిగ నేతృత్వంలో మహాజనులుగా ఏకమై తెలంగాణ రాజకీయాల్లో మూడవ ప్రత్యామ్నాయశక్తిగా ఎదగాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఆ దిశగా అన్ని కులాలు ఆలోచించి, ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఎస్సీ వర్గీకరణ పోరాటం విజయం సాధించిన నేపథ్యంలో జూలై 7న ఎమ్మార్పీఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవాన్ని పండుగ వాతావరణంలో జరుగుతున్నందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బూడిద జానీ మాదిగ, మండల ఉపాధ్యక్షులు గోపి నాగరాజు మాదిగ, బూడిద ఆంజనేయులు మాదిగ, మోత్కుపల్లి నాగరాజు మాదిగ, బూడిద కరుణాకర్ మాదిగ, గణేష్ మాదిగ, నవీన్ మాదిగ, ఉప కులాల నాయకులు ఒగ్గు శివ, బూడిద సింహాద్రి మాదిగ, శివ మాదిగ, మచ్చగిరి మాదిగ, మహిళా నాయకులు బూడిద రాజమ్మ, జయమ్మ, మోత్కుపల్లి మనోహర, పులిగిల్ల చంద్రమ్మ, ఎల్లమ్మ, తదితరులు పాల్గొన్నారు......

## ఎంపీ చామలపై అసత్యపు ఆరోపణలు చేస్తే సహించేది లేదు....

కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రశాంత్ హెచ్చరిక....

**ఆలేరు జూన్ 22 (అఖండ భూమి న్యూస్):** భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి పై కక్షపూరితంగా, ఉద్దేశపూర్వకంగా పలు మీడియా సంస్థలలో చేస్తున్న అసత్యపు ఆరోపణలు సరికావని కాంగ్రెస్ పార్టీ నాయకులు తాజా మాజీ ఎంపీటీసీల ఫోరం జిల్లా ఉపాధ్యక్షులు ఆరే ప్రశాంత్ గౌడ్ అన్నారు. ఆదివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తమ చేతిలో పెన్ను, పేపర్ ఉందిగా అని తమ ఇష్టం వచ్చినట్లు ఒక పార్లమెంటు సభ్యునిపై అసత్యపు ఆరోపణలు చేయడం సరైన పద్ధతి కాదని చెప్పారు. పార్లమెంటు సభ్యునిగా ఎన్నికైన నాటి నుండి నిత్యం భువనగిరి పార్లమెంట్ పరిధిలోని ఎమ్మెల్యేలతో కలిసి అభివృద్ధి పనులు, ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి కష్టసుఖాలలో భాగస్వామ్యం అవుతున్న పార్లమెంటు సభ్యునిపై ఇలాంటి అసత్యపు ఆరోపణలు చేస్తే ప్రజలు సహించరని తెలిపారు. చామల కిరణ్ కుమార్ రెడ్డి గురించి తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ తెలుసునని అన్నారు. తమ మనుగడ కోసం ప్రజల మనిషి పై లేనిపోని వార్తలు రాస్తూ, వజ్రలో గందరగోళం చేసేందుకు చేస్తున్న కుట్రలు ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. భువనగిరి పార్లమెంటు ప్రజల కోసం కృషి చేస్తున్న చామల కిరణ్ కుమార్ రెడ్డి ఇటీవల పార్లమెంటు అధికారులు వెల్లడించిన 100% హాజరు విషయాన్ని ఈ సందర్భంగా సదరు వ్యక్తులు గుర్తుంచుకోవాలని సూచించారు. లేకుంటే తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఎల్లో మీడియాను తిరస్కరిస్తారని హెచ్చరించారు....

## కబ్జాల తొలగింపుకోసం రైతులకు హామీ ఇచ్చిన ఎంపీ చామల



**అఖండ భూమి జూన్ 22 (అఖండ భూమి న్యూస్):** జనగామ జిల్లా కేంద్రం నుండి బచ్చన్నపేట మండలానికి వెళ్లే ప్రధాన రహదారిపై గల పెద్దపహాడ్ రామ రహదారిపై కబ్జాలకు గురైన భూమిని రక్షించి రైతులకు ఎలాంటి సమస్యలు లేకుండా చేస్తానని ఆదివారం నాడు భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన వెంటనే తహసిల్దార్ తో చరవాణిలో మాట్లాడుతూ భూభారతి ఆధారంగా విచారణ చేపట్టాలని ఆదేశించారు. కబ్జా తొలగింపు ప్రక్రియ వేగవంతంగా కొనసాగేలా చర్యలు చేపట్టాలని సూచించారు. రైతుల ఆందోళనను ఓ ప్రజా ప్రతినిధిగా కాకుండా కర్తవ్యం గా భావించి, రైతు బిడ్డగా తన బాధ్యతను నెరవేరుస్తున్నానని చెప్పారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు ప్రజల కష్టసుఖాలలో భాగం పంచుకుంటున్నాను అని తెలిపారు.....

## మారిక గిరిజన విద్యార్థులకు పుస్తకాలు వితరణ

హర్షం వ్యక్తం చేస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు



**వేపాడ జూన్ 22 (అఖండ భూమి న్యూస్):** మండలంలోని కరకవలస పంచాయతీ శివారు గిరి శిఖర గ్రామమైన మారిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల చెందిన గిరిజన విద్యార్థులకు శివ ఛత్రపతి కలామ్ జూనియర్ కాలేజ్ మదురవాడ విశాఖ డైరక్టర్ ఎం.సురేష్ కుమార్ రూ.11వేల500 రూపాయలు విలువగల నోట్ బుక్స్, పెన్స్ , పెన్సిల్స్,ప్లాంక్స్, ఛార్ట్స్ ను వితరణగా అందించారు. కరకవలస పంచాయతీ నుండి గిరిశిఖర మారిక గ్రామానికి సుమారు 12కిలో మీటర్ల మేర దూరం కావడంతో పైగా రహదారి సౌకర్యం లేక పాఠశాల భవనం లేక గిరిజన విద్యార్థులు పడుతున్న అవస్థలపై ప్రత్యేక దృష్టి సారించి పాఠశాలను అభివృద్ధి చేయాలనే సదుద్దేశంతో పాఠశాలకు వసతులు కల్పించాలని అలాగే గిరిజన విద్యార్థులకు చదువుకునేందుకు కావలసిన మౌలిక సౌకర్యాలను వారికి అవసరమయ్యే నోట్ పుస్తకాలు అందించాలని,దాతలు సహకారంతో పాఠశాలలను అభివృద్ధి చేయాలని ధ్యేయంగా పలువురు దాతలను కోరగా విశాఖ జిల్లా మదురవాడలో గల శివ ఛత్రపతి కలాం జూనియర్ కళాశాల డైరెక్టర్ ఎం.సురేష్ కుమార్ సహృదయంతో మారిక పాఠశాల ఉపాధ్యాయులు తాడి రాంబాబును కాలేజీకి పిలిపించి విద్యార్థులకు అవసరమగు పుస్తకాలు,పెన్నులు,తదితర వస్తువులను అందించారు.ఈ మేరకు మారిక గిరిజన పాఠశాల విద్యార్థులు,తల్లిదండ్రులు, ఉపాధ్యాయుడు తాడి రాంబాబు తమ పాఠశాల అభివృద్ధికి విద్యార్థుల విద్యకై అతను చేస్తున్న కృషికి అభినందనలు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## 55 లక్షల తో రహదారి పనులు ప్రారంభం

**జి.మాడుగుల, జూన్ 22 (అఖండ భూమి న్యూస్):** జి. మాడుగుల మండలం గడుతూరు గ్రామ పంచాయతీ లొ గానుగురోలు రోడ్డు నుండి పిల్లగుడు వరకు పీఎం జన్మన్ రోడు ను ఆదివారం మాజీ ఎంపీపీ కొర్ర పద్మ ప్రార%శీ%బించారు. మారుమూల గ్రామాలకు రహదారి సౌకర్యం కోసం కుతి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ సర్పంచ్ కోమటి చిన్నయ్య తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బర్సింగి రాజాంనాయుడు కొండపల్లి సింహాచలం కె. రాంబాబు వైసీపీ నాయకులు కె సూర్యనారాయణ గ్రామస్తులు రాంబాబు రమేష్ పాల్గొన్నారు

## పల్లా సింహాచలంకు నివాళులర్పించిన పార్వతీపురం నియోజవర్గం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర



**పార్వతిపురం మన్యం జిల్లా ప్రతినిధి జూన్ 22 (అఖండ భూమి న్యూస్):** దత్తి మహేశ్వరరావు పార్వతిపురం : తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు తండ్రి స్వర్గీయ సింహాచలంకు ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర ఘన నివాళులర్పించారు. ఇటీవల స్వర్గస్తులైన సింహాచలం దశదిన కర్మ కార్యక్రమం గాజువాక పల్లా నివాసంలో ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా టిడిపి ఎమ్మెల్యేలు,ఎంపీలు,ముఖ్య నాయకులు అందరూ పాల్గొని సింహాచలం కు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే విజయ్ చంద్ర మాట్లాడుతూ నేటితరం రాజకీయ నాయకులకు పల్లా సింహాచలం స్ఫూర్తిదాయకమని, విశాఖ జిల్లాలో సుదీర్ఘ రాజకీయ నడిపిన ఆయనను ఈ ప్రాంత ప్రజలు ఎంతో గౌరవించే వారిని తెలిపారు. తండ్రి అడుగుజాడల్లోనే నడుస్తున్న టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పళ్ళ శ్రీనివాసరావు రాష్ట్రంలోని అత్యధిక మెజారిటీ సాధించి తిరుగులేని నాయకుడిగా కొనసాగుతున్నారని పేర్కొన్నారు ఎవరికి ఏ కష్టం వచ్చినా తాను ఉన్నానంటూ భరోసా కల్పించే పల్లా శ్రీనివాసరావును గాజువాక ప్రజలు గుండెల్లో పెట్టుకొని చూసుకుంటున్నారని ఆయన సేవా తత్పరతకు ఇది నిదర్శనం అని కొనియాడారు.

## "పి.ఏ.ఏ.పి" జిల్లా అధ్యక్షులుగా వంగల దాలి నాయుడు



**పార్వతిపురం మన్యం జిల్లా ప్రతినిధి జూన్ 22 (అఖండ భూమి న్యూస్):** దత్తి మహేశ్వర రావు విద్యార్థుల సమస్యల పరిష్కారానికై కమిటీలు, లీగల్ సెల్ ఏర్పాటు చేయాలి ది పేరెంట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ (పి. ఏ. ఏ. పి) రాష్ట్ర అధ్యక్షులు శిఖరం నరహరి ది పేరెంట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (పి.ఏ.ఏ.పి) పార్వతీపురం మండలం జిల్లా అధ్యక్షులుగా వంగల దాలినాయుడు నియామకమయ్యారు. ఈ మేరకు ఆదివారం ఆ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు శిఖరం నరహరి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి. ఈశ్వరయ్యలు ఆదివారం నియామక పత్రం అందజేసి పార్వతీపురం మన్యం జిల్లా అధ్యక్షులుగా నియమించినట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్వతీపురం మన్యం జిల్లా లో గల విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు రంగ విద్యాసంస్థల్లో చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై దృష్టి పెట్టి విద్యార్థుల సమస్యల పట్ల స్పందించాలని పిలుపునిచ్చారు. అలాగే జిల్లాలో విద్యార్థుల తల్లిదండ్రులతో కమిటీని ఏర్పాటు చేయాలన్నారు. తల్లిదండ్రులతో లీగల్ సెల్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రైవేటు విద్యా సంస్థలు చేస్తున్న దోపిడీపై దృష్టి సారించాలన్నారు. విద్యార్థుల హక్కులకు భంగం కలగకుండా తగు తగువిధంగా పోరాటం చేయాలన్నారు. చట్టానికి వ్యతిరేకంగా ప్రవర్తిస్తున్న విద్యాసంస్థలపై న్యాయపరమైన పోరాటం చేయాలన్నారు. ది పేరెంట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ నియమ నిబంధనలు అమలు చేయాలని కోరారు. ఈ సందర్భంగా వంగల దాలినాయుడు మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి, తనకు అప్పగించిన బాధ్యతలను శాయిశక్తులా నిర్వర్తిస్తానన్నారు. జిల్లాలో విద్యార్థుల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. తనకు అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలియజేశారు.

## భూ సమస్యల పైన ఈనెల 23వ తేదీన కొమరాడ తాసిల్దార్ కార్యాలయం వద్ద జరిగే ధర్నా జయప్రదం చేయాలని కోరుతూ కు నేరు సంతలో ప్రసారం నిరసన



**పార్వతిపురం మన్యం జిల్లా ప్రతినిధి జూన్ 22 (అఖండ భూమి న్యూస్):** దత్తి మహేశ్వరరావు కొమరాడ మండలం కోనేరు సంతలో శనివారం 23వ తేదీన భూ సమస్యల పైన కొమరాడ తహసిల్దార్ కార్యాలయం వద్ద జరిగే ధర్నా జయప్రదం చేయాలని కోరుతూ ప్రసారం నిరసన చేయడం జరిగింది ఈ సందర్భంగా ప్రసారాన్ని ఉద్దేశించి సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు కొల్లి సాంబమూర్తి మాట్లాడుతూ గిరిజనులు తమ రాత ముత్తాతల నుండి సాగు చేస్తున్న పోడు భూములకు 2006 అడవి హక్కుల చట్ట ప్రకారం 10 ఎకరాల వరకు పట్టాలు ఇవ్వవలసి ఉండగా ఆ దిశగా పట్టాలు ఇవ్వకుండా పది ఎకరాలు సాగు చేస్తే 8 ఎకరాలకు 8 ఎకరాలు పోడు భూమి సాగుచేత్తే ఆరు ఎకరాలకు ఆరు ఎకరాలు సాగు చేస్తే మూడెకరాలకు మూడు ఎకరాల సాగు చేస్తే రెండు ఎకరాలకు రెండు ఎకరాలు సాగు చేస్తే ఎకరాకి భూమికి పట్టాలు ఇస్తూ అధికారులు చేతులు దులుపుకుంటున్నారని ఇది చాలా అన్యాయం అని అలాగే ఇప్పటికే అడవి శాఖ అధికారులు కూడా గిరిజనులు సాగు చేస్తున్న పోడు భూములకి పట్టాలు ఇచ్చిన నేపథ్యంలో ఆ పట్టాల పైన అడవి శాఖ అధికారులు సంతకాలు కూడా లేని పరిస్థితి ఉందని కాబట్టి ఇలాంటి సందర్భంలో గిరిజనులు సాగు చేస్తున్న భూములకు 10 ఎకరాల వరకు పట్టాలు ఇవ్వాలని అలాగే అన్నదాత సుఖీభవ కింద డబ్బులు కూడా ఇవ్వాలని కోరుతూ ఈ విధంగా పై సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈనెల 23వ తేదీ సోమవారం కొమరాడ తహసిల్దార్ కార్యాలయం జరిగే ధర్నాలో గిరిజన రైతాంగం పాల్గొని జయప్రదం చేయాలని ఈ సందర్భంగా కోరుతున్నాము ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు చెంబరు వెంకటరావు సుబ్బారావు నాగేశ్వరరావు లక్ష్మణరావు గణేష్ మధు పాల్గొన్నారు కూనేరు సంతలో ప్రసారం చేస్తున్న ఫోటో నాయకులు మాట్లాడుతున్న వీడియో చూడగలరు

## అంగరంగ వైభవంగా శ్రీ కోదండ రామస్వామివారి ఆలయ 30వ వార్షికోత్సవ వేడుకలు





**ఆలమూరు, జూన్ 22 (అఖండ భూమి న్యూస్):** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని ఆలమూరు మండలం సంధిపూడి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీకోదండ రామస్వామివారి ఆలయ 30వ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం అంగరంగ వైభవంగా జరిగాయి. ప్రముఖ వేద పండితులు గుండు బ్రహ్మన్న మంత్రోఛ్ఛారణల మధ్య హైదరాబాద్ కు చెందిన నాగులపల్లి మురళీకృష్ణ, నాగమణి దంపతులు ఈ వేడుకకు శ్రీకారం చుట్టారు. తొలుత బాణాసంచా కాల్పుల మధ్య సన్నాయి వాయిద్యాలతో ఆలయానికి ఊరేగింపుగా చేరుకుని పీటలపై కూర్చుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన శ్రీరామ ఏకాహ మహోత్సవం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన భజన భక్త బృందం ఆలపించిన శ్రీరామ కీర్తనలు గ్రామస్తులను మంత్ర ముగ్ధుల్ని చేసింది. పరిసర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి ఈ వార్షికోత్సవ వేడుకలను అత్యంత భక్తి శ్రద్ధలతో తిలకించి తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు.

## చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన గొంగిడి

**బొమ్మలరామారం. ముద్ర.. జూన్ 22 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలంలోని వాలు తండ గ్రామానికి చెందిన మాజీ మార్కెట్ డైరెక్టర్ ధీరావత్ లింగనాయక్ మాతృమూర్తి ధీరావత్ హిర ఇటీవల అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్నమాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి ఆదివారం నాడు హీరా నివాసానికి వెళ్లి ఆమెకు చిత్రపటానికి పూలమాలలు వేసినివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి మన ధైర్యం కల్పించారు, ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు...

## ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం చేసిన గ్రామ ప్రజలు







**(ఆలేరు జూన్ 22 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలంలోని చిన్న కందుకూర్ గ్రామంలో 28 ఇందిరమ్మ ఇంట్ల, 20 లక్షల రూపాయలతో గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భవన ప్రహరీ గోడ నిర్మాణం, 12 లక్షల రూపాయలతో అంగన్వాడీ భవన నిర్మాణం, ఐదు లక్షల రూపాయలతో ముదిరాజ్ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య నిధులను మంజూరు చేయడాన్ని హర్షిస్తూ ఆదివారం నాడు గ్రామ ప్రజలు ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం చేయలేని అభివృద్ధిని ప్రజా ప్రభుత్వం చేస్తూ, ప్రజల మందనలను పొందడం గొప్ప విషయంగా అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నమిలే రామచందర్, ఎర్ర జహంగీర్, చందా సాయిబాబా, కాటం భాస్కర్, సుబ్బురు పోచయ్య, తదితరులు పాల్గొన్నారు....

## 55 లక్షల తో రహదారి పనులు ప్రారంభం

**జి.మాడుగుల, జూన్ 22 (అఖండ భూమి న్యూస్):** జి. మాడుగుల మండలం గడుతూరు గ్రామ పంచాయతీ లొ గానుగురోలు రోడ్డు నుండి పిల్లగుడు వరకు పీఎం జన్మన్ రోడు ను ఆదివారం మాజీ ఎంపీపీ కొర్ర పద్మ ప్రార%శీ%బించారు. ప్రార్థన మైత్రి జన్మన్ నిధులతో చేపడుతున్న ఈ పనులకు సుమారు 55 లక్షలు మంజూరు అయ్యింది. ఈ నిధులతో ఆదివారం పనులు ప్రారంభించారు.మారుమూల గ్రామాలకు రహదారి సౌకర్యం కోసం కుతి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ సర్పంచ్ కోమటి చిన్నయ్య తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బర్సింగి రాజాంనాయుడు కొండపల్లి సింహాచలం కె. రాంబాబు వైసీపీ నాయకులు కె సూర్యనారాయణ గ్రామస్తులు రాంబాబు రమేష్ పాల్గొన్నారు

## సుపరిపాలన స్వర్ణాంధ్ర' విజయోత్సవ సభ ప్రజల ఆశీర్వాద సభ : ప్రత్తిపాటి

ఆనాడు బాబాయ్ హత్య ...

నేడు అమాయకుల జీవితాలు..

ఎవరైనా వారి వికృత రాజకీయక్రీడలో పావులే



**చిలకలూరిపేట జూన్ 22 (అఖండ భూమి న్యూస్):** అమరావతిలో నేడుజరగనున్న సుపరిపాలన స్వర్ణాంధ్ర' విజయోత్సవసభను ప్రజలు విజయవంతం చేయాలి. విశాఖలో జరిగిన యోగాంధ్ర కార్యక్రమం రాష్ట్రానికి అంతర్జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చింది. గిన్నిస్ రికార్డులతో పాటు పలు ప్రపంచ రికార్డులు సాధించిన యోగాంధ్ర భారీ విజయానికి ప్రజలే కారణం. అటువంటి ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సాగుతున్న కూటమి ప్రభుత్వ ఏడాది పాలనా సందర్భం.. ప్రతి ఒక్కరూ సంతోషించాల్సిన విషయమే. రాజధానిలో జరిగే సుపరిపాలన సభ ప్రజల ఆశీర్వాద సభ.ఓటు అనే ఆయుధంతో రాక్షసపాలన నుంచి రాష్ట్రాన్ని కాపాడిన ప్రతి ఒక్కరూ కూటమి ప్రభుత్వానికి తమ మద్ధతు తెలపాలి.సభకు వచ్చిన ప్రజానీకాన్ని చూసి, స్వార్థం...కుట్ర, కుతంత్రాలతో ప్రజాప్రభుత్వాన్ని అస్థిరపరచాలనుకునేవారు కళ్లలో నిప్పులు పోసుకోవాలి. ఎవరైనా వారి వికృత రాజకీయక్రీడలో పావులే ప్రజల ప్రాణాల్ని పూచికపుల్లల్లా చూస్తున్నవారి నిజస్వరూపాన్ని అర్థం చేసుకోవాలి.కళ్లల్లో కపట ప్రేమచూపుతూ...కడుపులో కత్తులు పెట్టుకొని తమ మధ్య తిరిగే కల్తీ నాయకుల వేషాలు ఇప్పటికైనా గ్రహించాలని కోరుతున్నా. పరామర్శల పేరుతో సొంత కార్యకర్తల్ని బలిపెట్టడానికి సిద్ధమైనవారు ఎంతకైనా తెగిస్తారని అందరూ తెలుసుకోవాలి. ఆనాడు బాబాయ్ హత్య ...నేడు అమాయకుల జీవితాలు. ఎవరైనా సరే వారి వికృత రాజకీయ క్రీడలో పావులే. అలాంటి వారి దుష్ట రాజకీయాలు ప్రజల శాంతి భద్రతలు, రాష్ట్ర క్షేమానికి ప్రాధాన్యమిచ్చే చంద్రబాబు పాలనలో సాగవు.అని ప్రత్తిపాటి ఒక ప్రకటనలో తెలిపారు.

# తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం తీసుకువస్తాం







నియోజకవర్గ ఇంచార్జి బాల్ నరసయ్య పిలుపు...

**(ఆత్మకూరు ఎం జూన్ 22 (అఖండ భూమి న్యూస్):** నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీని గ్రామస్థాయిలో అభివృద్ధి చేసుకుంటూ పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు పార్టీ శ్రేణులు కృషి చేయాలని టిడిపి ఆలేరు నియోజకవర్గ ఇంచార్జి రేగు బాల నరసయ్య పార్టీ శ్రేణులకు పిలుపునిచారు. ఆదివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం పరిధిలోని గుండాల, ఆత్మకూర్ ఎం మండలాల సమావేశానికి ఆయన పరిశీలకులు జేరిపోతుల కుమార్ తో కలిసి హాజరై మాట్లాడుతూ గతంలో జరిగిన పరిణామాలతో టిడిపి పార్టీకి అనేక ఎదురు దెబ్బలు తలిగాయని గుర్తు చేశారు. పార్టీకి ఎదురు దెబ్బలు తలిగినప్పటికీ ప్రజలు టిడిపి పార్టీ వైపు నేటికీ మొగ్గు చూపుతున్నారని తెలిపారు. గతంలో ఎంపీలు, ఎమ్మెల్యేలు కలిగి ఉన్నప్పటి సభ్యత్వంకు దరిదాపులో నేడు సభ్యత్వం పొందడం గొప్ప విషయం అని గుర్తు చేశారు. భవిష్యత్తులో ప్రజల పక్షాన నిలిచేందుకు పార్టీ శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం మండల కమిటీలను ప్రకటించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు....

# కొబ్బరికాయలు కొట్టి ఇందిరమ్మ ఇంద్ర భూమి పూజ చేసిన తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ సుధా















**(యాదగిరిగుట్ట జూన్ 22 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి పేదవాడికి సొంత ఇంటి కల నెరవేర్చేందుకు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం భారత దేశ చరిత్రలోనే సువర్ణ అక్షరాలతో లిఖించదగినదిగా తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ ఎరుకల సుధా హేమేందర్ గౌడ్ అన్నారు. ఆదివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మున్సిపాలిటీ పరిధిలోని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఇంటి నిర్మాణం కోసం జరిగిన భూమి పూజ కార్యక్రమంలో ఆమె కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పాల్గొని కొబ్బరికాయలు కొట్టి పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గానికి అత్యధిక ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చేసిన కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బంధారపు బిక్షపతి గౌడ్, కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ ముక్కెర్ల మల్లేష్ యాదవ్, నాయకులు కలకుంట్ల శేఖర్ గౌడ్, బాలు నర్సయ్య, సుధగాని రాజాలు గౌడ్, గోపాల్ గౌడ్, కమ్మికారీ జహంగీర్, ముక్కెర్ల వెంకటేష్ యాదవ్, గుండ్లపల్లి లింగం గౌడ్, బందారపు ఐలయ్య గౌడ్, సత్యనారాయణ, మున్సిపల్ వార్డు అధికారి నరసింహ, సృజన, తదితరులు పాల్గొన్నారు....

# రామలింగేశ్వర స్వామి వారిని దర్శించుకున్న ప్రభుత్వ విప్ బీర్ల దంపతులు



















**(ఆలేరు జూన్ 22 (అఖండ భూమి న్యూస్):** ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని నార్కట్పల్లి మండలం లో గల చెరువు గట్టు గ్రామంలోని జడల రామలింగేశ్వర స్వామి ఆలయం, నల్లగొండ మండలంలోని పానగల్ గ్రామంలో గల ఛాయా సోమేశ్వర ఆలయంలోని స్వామివార్లను ఆదివారం నాడు ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కుటుంబ సమేతంగా దర్శించుకుని స్వామివార్లకు ప్రత్యేక పూజలు చేశారు, స్వామివారికి ప్రీతిపాత్రమైన రుద్రాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గం, ఉమ్మడి నల్లగొండ జిల్లాతో పాటు తెలంగాణ యావత్ రాష్ట్రంలోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండే విధంగా స్వామివారి కరుణ చూపించాలని ప్రార్థించారు ఈ ఈ సందర్భంగా బీర్ల కుటుంబ సభ్యులకు ఆలయ అర్చకులు స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేసి, ఆశీర్వదించారు....



# ఆలమూరు మండల టిడిపి ఉపాధ్యక్షునిగా కాలా జయరాజు

**ఆలమూరు, జూన్ 22 (అఖండ భూమి న్యూస్):** ఆలమూరు మండలం తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులుగా సూర్యారావు పేట గ్రామానికి చెందిన కాలా జయరాజు ను నియమిస్తూ ఆదివారం కొత్తపేట శాసనసభ్యులు బండారు సత్యానందరావు ఉత్తర్వులు జారీ చేశారు. తెలుగుదేశం పార్టీ కార్యకలాపాలలో జయరాజు కుటుంబ సభ్యులు సుదీర్ఘకాలంగా పనిచేస్తున్నారు. ముఖ్యంగా ఎమ్మెల్యే బండారు సత్యానందరావుకు నమ్మకస్తుడుగా ఉంటారు. అలాగే గ్రామంలో బూత్ కన్వీనర్ గా ఉంటూ ప్రతి సమస్యను చాకచక్యంగా తనదైన శైలిలో పరిష్కరిస్తూ వస్తున్నారు. మండలంలో వివాదరహితుడిగా ఉంటూ అన్ని వర్గాల వారిని కలుపుకొని వెళ్లడంలో జయరాజు దిట్ట. అందుకనే ఆయనకు కీలకమైన ఈ పదవిని అప్పగించి అవకాశం కల్పించారు. ఈ సందర్భంగా జయరాజు మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి నిరంతరం పని చేస్తానన్నారు. తనకు ఈ పదవి రావడానికి కారకులైన ఎమ్మెల్యే సత్యానందరావుకు,ఈదల సత్తిబాబుకు,సలాది నాగేశ్వరరావుకు,వంటిపల్లి సతీష్ కు,బీసీ నాయకులకు,ఇతర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఈవీ స్కూటర్ ధరలు తగ్గించేలా హీరో సూపర్ ప్లాన్.. సరికొత్త కాన్సెప్ట్‌తో నయా ఈవీ విడుదల



ఇటీవల ఈవీ స్కూటర్ల జోరు దేశంలో బాగా పెరిగింది. ముఖ్యంగా మధ్య తరగతి ప్రజలు ఈవీ స్కూటర్ల వాడకాన్ని ఇష్టపడుతున్నారు. ఈ నేపథ్యంలో అన్ని కంపెనీలు బడ్జెట్ ఫ్రెండ్లీ ఈవీ స్కూటర్లను లాంచ్ చేస్తున్నాయి. తాజాగా ఈవీ స్కూటర్ల ధరలు తగ్గించేలా హీరో కంపెనీ సూపర్ ప్లాన్ వేసింది. ఆ ప్లాన్‌కు అనుగుణంగా కొత్త ఈవీను కూడా మార్కెట్‌లో లాంచ్ చేయనుంది. హీరో మోటోకార్ప్ కంపెనీకు చెందిన విడా జూలై 1, 2025న తన తదుపరి ఎలక్ట్రిక్ స్కూటర్ విడా వీఎక్స్‌ను లాంచ్ చేయనున్నట్లు తెలిపింది. భారతీయులకు తక్కువ ధరకు ఈవీ అందించాలనే ఉద్దేశంతో కంపెనీ ఓ కొత్త ప్రణాళిక వేసింది. హీరో తీసుకొచ్చిన ఈ ప్రణాళికతో భవిష్యత్‌తో ఈవీ వాహన రంగంలో పెను సంచలనాలకు కారణం అవుతుందని నిపుణులు చెబుతున్నారు. ప్రస్తుతం అందరూ బ్యాటరీతో సహా ఈవీను కొనుగోలు చేస్తున్నారు. దీంతో ఈవీ స్కూటర్ ధర అమాంతం పెరుగుతుంది. అయితే ఈ సమస్యకు చెక్ పెట్టేలా సబ్‌స్క్రిప్షన్ బ్యాటరీ విధానంతో హీరో ఈవీ కొత్త ప్రణాళికను పరి చేసింది. వీఎక్స్2 ఈవీ బ్యాటరీ-యాజ్-ఎ-సర్వీస్ (బీఏఏఎస్) ప్లాన్‌తో లాంచ్ చేసింది. వినియోగదారులు స్కూటర్‌ను మాత్రమే కొనుగోలు చేసి దాని బ్యాటరీకు మాత్రం సబ్‌స్క్రిప్షన్‌ను చెల్లించాల్సి ఉంటుంది. హీరో తీసుకొచ్చిన ఈ కొత్త ప్రణాళికతో ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాల ముందస్తు ధరలు భారీగా తగ్గుతాయని నిపుణులు చెబుతున్నారు. ఈ మోడల్ కింద, వినియోగదారులు సౌకర్యవంతమైన సబ్స్క్రిప్షన్ ప్లాన్స్‌ను ఎంచుకోవాల్సి ఉంటుంది. బ్యాటరీ నిర్వహణతో పాటు భర్తీ విషయానికి వస్తే ఆ బాధ్యతలు సబ్‌స్క్రిప్షన్ విధానంలో ఉంటాయి కాబట్టి ధర భారీగా తగ్గుతుంది. హీరో విడా వీఎక్స్2 ఈవీ స్కూటర్ హై-ఎండ్ విడా వీ2 స్కూటర్‌కు బడ్జెట్- ఫ్రెండ్లీ ప్రత్యామ్నాయమని ఆ కంపెనీ ప్రతినిధులు చెబుతున్నా. ఈ రెండు స్కూటర్లు కొంత అంతర్గత హార్డ్‌వేర్‌లు ఒకే మాదిరిగా ఉంటాయి. వీఎక్స్-2 సరళమైన మరింత ఆచరణాత్మక డిజైన్‌తో ఆకర్షిస్తుంది. డిస్క్ కు బదులుగా డ్రమ్ బ్రేక్లు, చిన్న టీఎఫ్‌టీ డిస్‌ప్లేతో పాటు సింగిల్ సీట్ సెటప్‌తో వస్తుంది. అందువల్ల ఈ స్కూటర్ బజాజ్ చేతక్ 3001, ఏథర్ 450ఎక్స్‌కు గట్టి పోటీనిస్తుంది.

## మొబైల్ రీఛార్జ్ ప్లాన్స్ 28 రోజులే ఎందుకు ఉంటాయి? బిజినెస్ మైండ్ అంటే ఇదే..



సాధారణంగా మొబైల్ రీఛార్జ్ చేసుకోవాలంటే 30 రోజుల వ్యాలిడిటీ కాకుండా 28 రోజులే ఉంటాయి. మరి నెల మొత్తం కాకుండా కేవలం 28 రోజులో ఎందుకు ఉంటాయోనని మీరెప్పుడైనా ఆలోచించారా? దీన్ని బట్టి చూస్తే కంపెనీ బిజినెస్ మైండ్ ఎలాంటి ఉంటుందో అర్థమైపోతుంటుంది.. భారతదేశంలో ఇంటర్నెట్ వినియోగదారుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. ప్రముఖ టెలికాం కంపెనీలు కస్టమర్లను ఆకర్షించడానికి వివిధ రకాల ప్రీపెయిడ్, పోస్ట్‌పెయిడ్ ప్లాన్‌లను ప్రవేశపెడుతున్నాయి. చాలా కంపెనీల రీఛార్జ్ ప్లాన్‌లలో చాలా వరకు 28 రోజులకు సంబంధించినవి. కంపెనీలు నెల కూడా పూర్తి చేయకుండా 28 రోజుల ప్లాన్‌లను ప్రవేశపెట్టడం వెనుక ఒక పెద్ద వ్యాపార వ్యూహం ఉంది. ప్రారంభంలో కొన్ని కంపెనీలు మాత్రమే 28 రోజుల ప్లాన్‌లను ప్రవేశపెట్టాయి. కానీ ఇప్పుడు చాలా కంపెనీలు ఈ పద్ధతిని అనుసరిస్తున్నాయి. వారు ప్రతి నెలా ప్లాన్‌లను ప్రవేశపెడితే, వినియోగదారులు సంవత్సరంలో 12 సార్లు మాత్రమే రీఛార్జ్ చేసుకోవాలి. కానీ వాస్తవం ఏమిటంటే 28 రోజుల ప్లాన్‌లతో వినియోగదారులు సంవత్సరంలో 13 సార్లు రీఛార్జ్ చేసుకోవాలి. 28 రోజుల ప్లాన్‌లను ఉపయోగించడం ద్వారా మీరు 30 రోజుల నెలల్లో 2 రోజులు తక్కువ, 31 రోజుల నెలల్లో 3 రోజులు తక్కువ పొందుతారు. దీని వలన దాదాపు ఒక నెల అదనంగా వస్తుంది. అందుకే సంవత్సరానికి 12 రీఛార్జ్‌లకు బదులుగా, మీరు 13 రీఛార్జ్‌లు చేయాలి. ఫిబ్రవరిలో 29 రోజులు ఉన్న సంవత్సరాల్లో ఆ విధంగా ఒక అదనపు రోజు కూడా అందుబాటులో ఉంటుంది. ఈ వ్యూహం ద్వారా టెలికాం కంపెనీలు ప్రతి సంవత్సరం ఒక అదనపు నెల రీఛార్జ్ ప్రయోజనాన్ని పొందుతాయి. అయితే ఇటీవల కోర్టు ఆదేశాలతో కొంత ఎక్కువ రీఛార్జ్ ప్లాన్‌తో 30 రోజుల పాటు వ్యాలిడిటీ కూడా అందిస్తున్నాయి.

## పాలసీదారుడు, నామినీ ఇద్దరు మరణిస్తే డబ్బు ఎవరికి అందిస్తారు? చట్టం ఏం చెబుతోంది?




కొన్ని కంపెనీలు క్లెయిమ్‌ల త్వరిత పరిష్కారం కోసం నిబంధనలు సడలిస్తున్నాయి, ఉదాహరణకు ఈ సందర్భాలలో కోర్టు నుండి ఆర్డర్ కోసం వేచి ఉండటానికి బదులుగా, క్లెయిమ్ సెటిల్‌మెంట్ నుండి వచ్చిన మొత్తాన్ని ఎలా విభజించాలో వారసులు అంగీకరిస్తే.. ఎప్పుడు ఎవరికి ఎలాంటి ప్రమాదం జరుగుతుందో చెప్పని పరిస్థితి. ఈరోజుల్లో రకరకాల అనారోగ్య సమస్యలు, రోడ్డు ప్రమాదాలు ఇలా ఎన్నో రకాల ప్రమాదాల కారణంగా చాలా మంది మరణిస్తున్నారు. అందుకే ప్రతి ఒక్కరికి ఇన్సూరెన్స్ ఉండాలని సూచిస్తుంటారు నిపుణులు. కొన్నిసార్లు మనం ఎప్పుడూ ఊహించని పరిస్థితులు తలెత్తుతాయి. జూన్ 12న అహ్మదాబాద్‌లో జరిగిన ఎయిర్ ఇండియా ప్రమాద సంఘటనను తీసుకోండి. ఈ భయంకరమైన ప్రమాదం గురించి ఎవరికైనా కనీసం ఆలోచన ఉందా? ఇప్పుడు ఓ ప్రశ్న తలెత్తుతుంది. బీమా పాలసీలో పాలసీదారుడు, నామినీ ఇద్దరూ మరణిస్తే బీమా డబ్బులు ఎవరికి అందుతాయి?

### విమాన ప్రమాదం తర్వాత అనేక కేసులు తెరపైకి..

పీటీఐ నివేదిక ప్రకారం.. అహ్మదాబాద్ విమాన ప్రమాదం తర్వాత, పాలసీదారుడు, క్లెయిమ్ పొందిన నామినీ ఇద్దరూ ప్రమాదంలో మరణించిన అనేక కేసులు వెలుగులోకి వచ్చాయి. అహ్మదాబాద్ నుండి లండన్ గేట్‌వేకి బయలుదేరిన ఎయిర్ ఇండియా బోయింగ్ డ్రీమ్‌లైనర్ విమానం మెడికల్ ఆస్పత్రి భవనంపై కూలిపోయి 241 మంది ప్రయాణికులు మరణించిన విషయం తెలిసిందే. అలాగే మరణించారు. భవనంలో ఉన్న 35 మంది వరకు మేడికోలు, సిబ్బంది మరణించారు. ఇలాంటి పరిస్థితుల్లో దుఃఖాన్ని ఎదుర్కొంటున్న కుటుంబ సభ్యులు తరువాత ఏమి జరుగుతుందో, బీమాలో వచ్చిన డబ్బును ఎలా క్లెయిమ్ చేసుకోవాలో కూడా ఆలోచించాల్సి ఉంటుంది. పాలసీదారుడు, నామినీ ఇద్దరూ మరణిస్తే బీమా డబ్బు ఎవరికి వస్తుందో తెలుసుకుందాం.

### బీమా పాలసీ జప్తు అవుతుందా?

ముందుగా బీమా మొత్తం ఎప్పుడూ జప్తు కాదని, , కానీ పాలసీదారుడి ఆస్తిలో భాగమవుతుంది. సాధారణంగా పిల్లలు, జీవించి ఉన్న తల్లిదండ్రులు లేదా జీవిత భాగస్వామి వంటి చట్టపరమైన వారసులు దీనిని క్లెయిమ్ చేసుకోవచ్చు. ఎయిర్ ఇండియా ప్రమాదం తర్వాత అనేక బీమా కంపెనీలు ఇలాంటి కేసులను ఎదుర్కొంటున్నాయి. వంటి అనేక బీమా సంస్థలు పాలసీదారు, నామినీ ఇద్దరూ మరణించిన క్లెయిమ్‌లను అందుకున్నాయి. నివేదిక ప్రకారం.. కొన్ని కంపెనీలు క్లెయిమ్‌ల త్వరిత పరిష్కారం కోసం నిబంధనలు సడలిస్తున్నాయి, ఉదాహరణకు %బా×జ% ఈ సందర్భాలలో కోర్టు నుండి ఆర్డర్ కోసం వేచి ఉండటానికి బదులుగా, క్లెయిమ్ సెటిల్‌మెంట్ నుండి వచ్చిన మొత్తాన్ని ఎలా విభజించాలో వారసులు అంగీకరిస్తే, చట్టపరమైన వారసుల నుండి డిక్లరేషన్, నష్టపరిహార బాండ్లను అంగీకరిస్తున్నట్లు తెలిపింది. సాధారణంగా బీమా కంపెనీలు పత్రాలను తనిఖీ చేసి, పాలసీదారుడు లేదా నామినీతో క్లెయిమ్ చేసే వ్యక్తి సంబంధాన్ని నిర్ధారించిన తర్వాత డబ్బును చెల్లిస్తాయి. ఇప్పుడు రెండవ ప్రశ్న ఏమిటంటే.. ఎక్కువ మంది చట్టపరమైన వారసులు ఉంటే ఈ పరిస్థితిలో కంపెనీ ఏం చేస్తుంది? హిందూ వారసత్వ చట్టంలో చట్టపరమైన వారసులను రెండు వర్గాలుగా విభజించారు. మొదటి వర్గంలో కొడుకు-కుమార్తె, భార్య, తల్లి వంటి క్లాస్ వన్ చట్టపరమైన వారసులు ఉన్నారు. క్లాస్ వన్ చట్టపరమైన వారసులలో ఎవరూ లేకుంటే క్లాస్ 2 పరిగణిస్తారు. ఇందులో తండ్రి, సోదరుడు-సోదరి, మేనల్లుడు-మేనకోడలు ఉన్నారు.

## పసిడి ప్రియులకు అలర్ట్.. తెలుగు రాష్ట్రాల్లో తులం బంగారం ధర ఎంత ఉందో తెలుసా..?



బంగారానికి మళ్లీ రెక్కలు వచ్చేశాయి. ఇరాన్ ఇజ్రాయెల్ దాడుల నేపథ్యంలో పెట్టుబడులకు సేఫ్ అయిన బంగారం వైపు ఇన్వెస్టర్లు చూస్తున్నారు. దీంతో బంగారం, వెండి ధరలు ఆల్‌టైమ్ గరిష్టంలో ట్రేడ్ అవుతున్నాయి. అంతర్జాతీయంగా ఈక్విటీ మార్కెట్లపై ఒత్తిడి, ముడిచమురు ధరలు పెరగడం వంటి అంశాలు పసిడి ధరల పెరుగుదలకు ప్రధాన కారణంగా నిలుస్తున్నాయి. అటు వెండి ధరలు కూడా గరిష్ట స్థాయిల్లోనే స్థిరంగా కొనసాగుతున్నాయి. వాస్తవానికి పసిడి, వెండికి ఎల్లప్పుడూ డిమాండే ఉంటుంది.. బులియన్ మార్కెట్‌లో బంగారం, వెండి ధరలు ఒక్కోసారి తగ్గితే.. మరికొన్ని సార్లు పెరుగుతూ వస్తుంటాయి.. తాజాగా.. బంగారం, వెండి ధరలు స్థిరంగా కొనసాగుతున్నాయి.. జూన్ 22 2025 ఆదివారం ఉదయం వరకు పలు వెబ్‌సైట్లలో నమోదైన ధరల ప్రకారం.. దేశీయంగా 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర 1,00,750 ఉండగా.. 22 క్యారెట్ల ధర 92,350 లుగా ఉంది. వెండి కిలో ధర రూ.1,10,000లుగా ఉంది.

### ప్రముఖ నగరాల్లో బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయంటే..

హైదరాబాద్‌లో 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,00,750 ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ.92,350 లుగా ఉంది. మరోవైపు కిలో వెండి ధర రూ.1,20,000లుగా ఉంది.

విజయవాడ, విశాఖపట్నంలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.1,00,750 ఉంటే.. 22 క్యారెట్ల ధర రూ.92,350లుగా ఉంది. కిలో వెండి ధర రూ.1,20,000 లుగా ఉంది.

ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.1,00,900, 22 క్యారెట్ల ధర రూ.92,500 లుగా ఉంది. మరోవైపు కిలో వెండి ధర రూ.1,10,000లుగా ఉంది.

ముంబైలో 24 క్యారెట్ల ధర రూ.1,00,750, 22 క్యారెట్ల ధర రూ.92,350 గా ఉంది. వెండి ధర కిలో రూ.1,10,000లుగా ఉంది.

చెన్నైలో 24 క్యారెట్ల ధర రూ.1,00,750 లు ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ.92,350 లుగా ఉంది. వెండి ధర కిలో రూ.1,20,000 లుగా ఉంది.

బెంగళూరులో 24 క్యారెట్ల ధర రూ.1,00,750, 22 క్యారెట్ల ధర రూ.92,350 గా ఉంది. వెండి ధర కిలో రూ.1,10,000 లుగా ఉంది.

గమనిక, ఈ ధరలు ఉదయం 6 గంటలకు నమోదైనవిగా గమనించగలరు.. ధరలు ఎప్పటికప్పుడు మారుతుంటాయి.. ఒకవేళ మీకు బంగారం, వెండి ధరల లేటెస్ట్ అప్‌డేట్ గురించి తెలుసుకోవాలంటే ఈ మొబైల్ నెంబర్‌కు 8955664433కు మిస్డ్ కాల్ ఇవ్వవచ్చు. పసిడి ప్రియులకు అలర్ట్.. తెలుగు రాష్ట్రాల్లో తులం బంగారం ధర ఎంత ఉందో తెలుసా..?

## క్రెడిట్ స్కోరు 750 దాటినా.. మీరు బ్యాంకు నుంచి రుణం పొందలేరు.. ఎందుకో తెలుసా?












ఇప్పటికే రుణం తీసుకుంటే కొత్త రుణం తీసుకోవడం కష్టమవుతుంది. బహుళ రుణాలు ఒకేసారి నడుస్తుంటే, కొత్త రుణం తీసుకోవడం చాలా కష్టం. ఎందుకంటే ఈ పరిస్థితిలో ఆ వ్యక్తికి రుణం తిరిగి చెల్లించే సామర్థ్యం ఉందా లేదా అని.. కొత్త లోన్ తీసుకునేటప్పుడు లేదా క్రెడిట్ కార్డ్ కోసం దరఖాస్తు చేసుకునేటప్పుడు క్రెడిట్ స్కోర్ చాలా ముఖ్యం. అలాగే క్రెడిట్ స్కోర్ 750 కంటే ఎక్కువ ఉంటే, తక్కువ వడ్డీ రేటుకు రుణం పొందడం సులభం అని నిపుణులు అంటున్నారు. కానీ చాలా మంది క్రెడిట్ స్కోర్ 750 కంటే ఎక్కువ ఉండవచ్చు. కానీ వారు లోన్ తీసుకోవడానికి వెళ్ళినప్పుడు బ్యాంక్ దానిని తిరస్కరిస్తుంది. ఎందుకో తెలుసా..?

కానీ ఇలా ఎందుకు జరుగుతుంది? దీనికి అనేక కారణాలు ఉండవచ్చు. కస్టమర్ చాలా త్వరగా ఉద్యోగాలు మారుతున్నట్లు బ్యాంక్ గమనించి ఉండవచ్చు. అలాంటప్పుడు బ్యాంకు రుణం ఇవ్వడానికి నిరాకరించవచ్చు. ఎందుకంటే అలాంటి పరిస్థితిలో, ఆ వ్యక్తి ఆదాయం స్థిరంగా లేదని బ్యాంక్ భావిస్తుంది. ఫలితంగా ఆ వ్యక్తికి రుణం ఇవ్వడం చాలా ప్రమాదకర పని. అంటే వ్యక్తికి ఉద్యోగం స్థిరంగా లేదని, చీటికి మాటికి మారుతుంటాడని గమనిస్తుంది బ్యాంకు. దీని వల్ల ఆర్థిక పరిస్థితులను అంచనా వేసి రుణం ఇచ్చేందుకు వెనుకడుగు వేస్తుంది.




ఇప్పటికే రుణం తీసుకుంటే కొత్త రుణం తీసుకోవడం కష్టమవుతుంది. బహుళ రుణాలు ఒకేసారి నడుస్తుంటే, కొత్త రుణం తీసుకోవడం చాలా కష్టం. ఎందుకంటే ఈ పరిస్థితిలో ఆ వ్యక్తికి రుణం తిరిగి చెల్లించే సామర్థ్యం ఉందా లేదా అని బ్యాంకు పరిశీలిస్తుంది. ఆ వ్యక్తికి రుణం తిరిగి చెల్లించే సామర్థ్యం లేదని బ్యాంకు భావిస్తే, ఆ వ్యక్తికి మరో రుణం లభించదు.

చాలా రుణాలకు హామీదారుడు అవసరం. హామీదారుడి క్రెడిట్ స్కోరు చెడ్డది అయినప్పటికీ కస్టమర్ తరచుగా రుణం పొందలేరు. ఫలితంగా, మీరు భవిష్యత్తులో రుణం కోసం దరఖాస్తు చేసుకోవాలనుకుంటే మీరు మీ క్రెడిట్ స్కోరుతో పాటు ఈ అంశాలను పరిగణనలోకి తీసుకోవాలి.

ఇలాంటి తప్పులు చేసినట్లయితే మీకు క్రెడిట్ స్కోర్ భారీగా ఉన్నప్పటికీ బ్యాంకు నుంచి రుణం పొందలేరని గుర్తించుకోండి. మీరు రుణం పొందాలంటే క్రెడిట్ స్కోర్‌తో పాటు ఇతర వివరాలు బ్యాంకులు పరిశీలిస్తాయని గుర్తించుకోండి.

## జూలై 1 నుంచి ఈ వాహనాలకు పెట్రోల్, డీజిల్ బంద్.. కొత్త టెక్నాలజీ!




డేటాను పర్యవేక్షించడానికి ఎక్కువగా ఫ్లాగ్ చేయబడిన వాహనాలతో ఇంధన స్టేషన్లను గుర్తించడానికి కఠినమైన నిర్ణయాల అమలుకు ఢిల్లీ రవాణా శాఖ 100 ప్రత్యేక బృందాలను నియమించింది. ఢిల్లీ, పోల్యూషన్‌ను శుభ్రం చేయడానికి పాత బీఎస్ ప్రమాణాల వాహనాలను తొలగించడం.. ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నిషన్ కెమెరాల ద్వారా గుర్తించి అన్ని వాహనాల లైఫ్ టైమ్ అయిపోయిన వాహనాలను జూలై 1 నుండి ఢిల్లీలోని పెట్రోల్ బంకుల్లో ఇంధనం నింపడానికి అనుమతించబోమని కమిషన్ ఆఫ్ ఎయిర్ క్వాలిటీ మేనేజ్‌మెంట్ ప్రకటించింది.

10 సంవత్సరాల కంటే పాత డీజిల్ వాహనాలు, 15 సంవత్సరాల కంటే పాత పెట్రోల్ వాహనాల జీవిత కాలం అయిపోయిన వాహనంగా పరిగణిస్తారు. %జూూువీ% ప్రకారం, ఈ నిషేధం నవంబర్ 1 నుండి గురుగ్రామ్, ఫరీదాబాద్, ఘజియాబాద్, గౌతమ్ బుద్ధ నగర్, సోనిపట్‌లకు విస్తరించనున్నారు. అలాగే ఏప్రిల్ 1, 2026 నుండి మిగిలిన ప్రాంతాలను కవర్ చేస్తుంది.

**3.63 కోట్లకు పైగా వాహనాలను తనిఖీ:** ఢిల్లీలోని 500 ఇంధన కేంద్రాలలో కెమెరాలను ఏర్పాటు చేశామని, దీనివల్ల వాహన డేటా రియల్ టైమ్ ట్రాకింగ్ సాధ్యమవుతుందని సభ్యుడు డాక్టర్ వీరేంద్ర శర్మ అన్నారు. ఇప్పటివరకు ఈ వ్యవస్థ 3.63 కోట్లకు పైగా వాహనాలను తనిఖీ చేసిందని, వాటిలో 4.90 లక్షల వాహనాలను లైఫ్ టైమ్ నిలిచిపోయినట్లు గుర్తించామని చెప్పారు. 29.52 లక్షల వాహనాలు తమ కాలుష్య నియంత్రణ ధృవీకరణ పత్రాన్ని పునరుద్ధరించాయని, ఫలితంగా రూ.168 కోట్ల విలువైన చలాన్లు జారీ చేసినట్లు శర్మ చెప్పారు.

**100 ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలు:** డేటాను పర్యవేక్షించడానికి ఎక్కువగా ఫ్లాగ్ చేయబడిన వాహనాలతో ఇంధన స్టేషన్లను గుర్తించడానికి కఠినమైన నిర్ణయాల అమలుకు ఢిల్లీ రవాణా శాఖ 100 ప్రత్యేక బృందాలను నియమించింది. ఢిల్లీ, పోల్యూషన్‌ను శుభ్రం చేయడానికి పాత బీఎస్ ప్రమాణాల వాహనాలను తొలగించడం చాలా ముఖ్యం అని శర్మ అన్నారు. వాయు కాలుష్యంలో ఈ వాహనాలు పెద్ద పాత్ర పోషిస్తాయి. ఇప్పుడు పారదర్శకమైన, డిజిటల్, జవాబుదారీ వ్యవస్థ అమలు చేసినందున ఈ వ్యవస్థను మరింత ప్రభావవంతంగా చేయడానికి టోల్ కేంద్రాలలో కూడా దీనిని ఉపయోగిస్తారు. దీని కోసం సుమారు 100 అమలు బృందాలు పని చేస్తాయి. వాహనాలు ఇంధన స్టేషన్ల వద్దకు చేరుకున్నప్పుడు వ్యవస్థ స్వయంచాలకంగా లైసెన్స్ ప్లేట్ నంబర్‌లను స్కాన్ చేస్తాయి.

ఇది వాహన డేటాబేస్‌తో డేటాను క్రాస్-రిఫరెన్స్ చేస్తుంది. ఇది రిజిస్ట్రేషన్ వివరాలు, ఇంధన రకం, వాహనం వయస్సు వంటి సమాచారాన్ని సేకరిస్తుంది. ఒక వాహనం చట్టపరమైన కాలపరిమితికంటే ఎక్కువగా ఉన్నట్లు తేలితే, దానిని ఎండ్ ఆఫ్ లైఫ్‌గా గుర్తిస్తారు. ఫ్లాగ్ చేసిన తర్వాత పెట్రోల్ బంకుల్లో పెట్రోల్, డీజిల్ వేయొద్దని హెచ్చరిక ద్వారా అలర్ట్ చేస్తుంది. దీంతో అలాంటి వాహనాలకు పెట్రోల్ గానీ,డీజిల్ గానీ వేయరు. ఉల్లంఘనను రికార్డ్ చేసి అమలు సంస్థలకు పంపుతుంది. వారు వాహనాన్ని స్వాధీనం చేసుకోవడం లేదా స్క్రాప్ చేయడం వంటి తదుపరి చర్యలు తీసుకోవచ్చు.

# ఆ బాధలో ఒకేసారి 9 సినిమాలను లైన్ లో పెట్టా



అయితే అలా విడిపోయిన తర్వాత ఆ పరిస్థితి నుంచి బయటకు రావడం ఎంత కష్టమనేది ఆ సిట్యుయేషన్ లో ఉన్న వారికే తెలుస్తుంది. ఈ మధ్య ఎంతో ఆర్భాటంగా పెళ్లి చేసుకోవడం, కలిసి మూడు నాలుగు వెకేషన్లకు వెళ్లడం, ఆ తర్వాత కొన్నాళ్లకు ఏవొక మనస్పర్థలతో విడిపోవడం ఎక్కువగా జరుగుతున్నాయి. సినీ ఇండస్ట్రీలో అయితే ఈ ధోరణి మరీ ఎక్కువైపోయింది. అప్పటివరకు ఒకరు లేకుండా ఒకరు బ్రతకలేం అన్నట్టు కనిపించిన వారే ఆ తర్వాత విడిపోయి ఒకరినొకరు నిందించుకుంటూ వార్తల్లోకెక్కుతున్నారు. అయితే అలా విడిపోయిన తర్వాత ఆ పరిస్థితి నుంచి బయటకు రావడం ఎంత కష్టమనేది ఆ సిట్యుయేషన్ లో ఉన్న వారికే తెలుస్తుంది. ఆ బాధను మర్చిపోయి తిరిగి మామూలు మనిషి అవడం అంత ఈజీ కాదంటున్నాడు హీరో ప్రొసెంజిత్ చటర్జీ. తన కో యాక్టర్ దెబశ్రీ రాయ్ ను ప్రేమించి పెళ్లి చేసుకున్న ప్రొసెంజిత్, పెళ్లి తర్వాత కొంత కాలానికే ఆమెతో విడిపోయాడు. ఈ విషయంపై తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ తామిద్దరూ విడిపోయినప్పుడు తమకు పెద్ద వయసేం లేదని, అందుకే ఒకరినొకరు నిందించుకున్నామని చెప్పాడు. విడిపోయిన తర్వాత ఆ బాధ నుంచి బయటకు రాలేకపోయానని, వర్క్ పై అసలు ఫోకస్ పెట్టలేకపోయానని, కొంత కాలం పాటూ అదే డిప్రెషన్ లో ఉన్నట్టు ప్రొసెంజిత్ వెల్లడించాడు. అదే టైమ్ లో బెంగాల్ లో టాప్ 10 యాక్టర్ల గురించి ఓ ఆర్టికల్ వచ్చిందని, ఆ టాప్ 10 లిస్ట్ లో ఎక్కడా తన పేరు లేకపోవడం తనను మరింత డిప్రెషన్ లోకి తీసుకెళ్లిందని, తర్వాత తనకు తాను సర్ది చెప్పుకుని, ఏడుస్తూ ఇంట్లో కూర్చుంటే ఒరిగేదేం లేదని, ఆఫీస్ కు వెళ్లి ఒకేసారి తొమ్మిది సినిమాలకు సంతకం చేసి వరుస సినిమాలను లైన్ లో పెట్టినట్టు చెప్పాడు. బాధగా అనిపించినప్పుడు తోటకు వెళ్లి కాసేపు ప్రశాంతంగా రిలాక్స్ అవుతానని చెప్పిన ప్రొసెంజిత్ దెబశ్రీ తో విడిపోయాక మరోసారి ప్రేమలో పడి అపర్ణ గుహ తకుర్తను పెళ్లి చేసుకున్నాడు. ఓ పాప పుట్టాక ప్రేరణతో కూడా మనస్పర్థలు రావడంతో వారు కూడా విడాకులు తీసుకున్నారు. ఆ తర్వాత నటి అర్పితా పాల్ ను మూడో పెళ్లి చేసుకున్నాడు ప్రొసెంజిత్. ప్రస్తుతం ప్రొసెంజిత్ మాలిక్ అనే సినిమా చేస్తున్నాడు. పులకిత్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా జులై 11న రిలీజ్ కానుంది.

# శివకార్తికేయన్‌తో దళపతి డైరెక్టర్ క్రేజీ ఫిల్మ్!



గత ఏడాది అమరన్‌తో బ్లాక్ బస్టర్ హిట్‌ని తన ఖాతాలో వేసుకున్న క్రేజీ హీరో శివ కార్తికేయన్ ఈ ఏడాది మరో విభిన్నమైన సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. శివకార్తికేయన్ నటిస్తున్న లేటెస్ట్ యాక్షన్ థ్రిల్లర్ మదరాసి. ఏ.ఆర్. మురుగదాస్ డైరెక్టర్. ఆయనకిది డైరెక్టర్‌గా లైఫ్ అండ్ డెత్ మూవీ. రుక్మిణీ వసంత్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ సినిమాని సెప్టెంబర్ 5న భారీ స్థాయిలో రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నారు.గత సినిమాలకు పూర్తి భిన్నమైన పవర్ ఫుల్ క్యారెక్టర్‌లో శివ కార్తికేయన్ నటిస్తున్నారు. దీనితో పాటు ఆయన సుధా కొంగర డైరెక్షన్‌లో ఓ యదార్థ గాథ ఆధారంగా రూపొందుతున్న పరాశకి లో నటిస్తున్నారు. శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తున్న ఈ మూవీలో జయం రవి, అథర్వ, మలయాళ నటుడు బాసిల్ జోసెఫ్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. డౌన్ పిక్చర్స్ బ్యానర్‌పై ఆకాష్ భాస్కరన్ నిర్మిస్తుండగా ఉదయనిధి స్టాలిన్ రెడ్ జైంట్ మూవీస్‌పై మద్రాస్ అంతటా రిలీజ్ చేయబోతున్నారు.వచ్చే ఏడాది జనవరిలో ఈ సినిమా భారీ స్థాయిలో తమిళంతో పాటు తెలుగులోనూ రిలీజ్ కాబోతోంది. ప్రస్తుతం ఈ రెండు సినిమాల్లో నటిస్తూ బిజీగా ఉన్న శివ కార్తికేయన్ తాజాగా మరో క్రేజీ ప్రాజెక్ట్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చేశాడు. ఈ ప్రాజెక్ట్‌ని దర్శకుడు వెంకట్ ప్రభు డైరెక్ట్ చేయనున్నారు. విజయ్ గోట్ మూవీలో శివ కార్తికేయన్ చిన్న గెస్ట్ క్యారెక్టర్ చేయడం తెలిసిందే.ఈ సినిమా ప్రమోషన్స్‌లోనే ఈ విషయాన్ని స్పష్టం చేసిన వెంకట్ ప్రభు ఈ మూవీని టైమ్ ట్రావెల్ నేపథ్యంలో అత్యంత భారీ స్థాయిలో తెరకెక్కించాలనే ప్లాన్‌లో ఉన్నారని ఇన్ సైడ్ టాక్. స్క్రిప్ట్ వర్క్ కోసం ఎక్కువ సమయం తీసుకుంటున్న వెంకట్ ప్రభు ఈ క్రేజీ ప్రాజెక్ట్‌ని ఈ ఏడాది నవంబర్‌లో ప్రారంభించాలని ప్లాన్ చేస్తున్నారట.

# అఖండ 2 టీజర్.. గూస్ బంప్స్..!




నందమూరి బాలకృష్ణ బోయపాటి శ్రీను కాంబినేషన్ లో వస్తున్న అఖండ 2 తాండవం సినిమా నుంచి లేటెస్ట్ గా టీజర్ రిలీజ్ చేశారు మేకర్స్. అఖండ సూపర్ హిట్ కాగా అఖండ 2 మీద భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఆ అంచనాలకు ఏమాత్రం తగ్గని విధంగా ఈ టీజర్ ఉంది. అఖండ 2 టీజర్ చూసిన వాళ్లంతా వావ్ గూస్ బంప్స్ అనక తప్పదు. ఒక సూపర్ హిట్ సినిమా సీక్వెల్ కి ఎలాంటి కంటెంట్ తో రావాలో దానికి ఏమాత్రం తగ్గకుండా వచ్చేలా ఉన్నారు అఖండ 2 టీం.ఇక టీజర్ విషయానికి వస్తే హిమాలయాల్లో ఉగ్ర అవతారంలో ఉన్న బాలయ్య శత్రువులను త్రిశూలంతో చీల్చి చెండాదుతాడు.. ఆ యాక్షన్ పార్ట్ టీజర్ లోనే హైలెట్. ఇక టీజర్ కి బోయపాటి టేకింగ్ ఒక హై ఇస్తే థమన్ ఇచ్చిన మ్యూజిక్ పూనకాలు తెప్పించేసింది. బాలయ్య బోయపాటి కాంబోకి ఉన్న క్రేజ్ అఖండ సీక్వెల్ గా వస్తున్న ఈ సినిమాకు ఇలాంటి టీజరే కావాలనుకునేలా పర్ఫెక్ట్ ఫీస్ట్ అందించారు.బాలయ్య మరోసారి అఘోరాగా విశ్వరూపాన్ని చూపించినట్టు ఉన్నారు. ముఖ్యంగా త్రిశూలం తో ఉన్న పోస్టర్ అయితే సిల్వర్ స్క్రీన్ పై చీటీలు చిరిపోయేలా ఉన్నాయంటే నమ్మాలి. బోయపాటి శ్రీను కూడా అఖండ 2 విషయంలో ఎలాంటి తప్పులు లేకుండా చాలా జాగ్రత్త పడుతున్నట్టు తెలుస్తుంది. అఖండ సినిమా కేవలం తెలుగు వెర్షన్ లో మాత్రమే రిలీజై సూపర్ హిట్ కాగా అఖండ 2 మాత్రం పాన్ ఇండియా రిలీజ్ అవుతుంది.ఇక అఖండ 2 లేటెస్ట్ టీజర్ తో రిలీజ్ డేట్ కూడా లాక్ చేశారు మేకర్స్. సెప్టెంబర్ 25న సినిమా రిలీజ్ లాక్ చేశారు. దసరా కానుకగా సెప్టెంబర్ 25న వరల్డ్ వైడ్ గా భారీ రిలీజ్ అవుతుంది అఖండ 2. ఈ సినిమాలో సం యుక్త మీనన్ హీరోయిన్ గా నటిస్తుంది. అఖండ 2 టీజర్ మ్యూజిక్ చూస్తుంటే మరోసారి బాలయ్య కోసం థమన్ డ్యూటీ ఎక్కేసినట్టే కనిపిస్తున్నాడు. సో బాలయ్య యాక్షన్ థమన్ మ్యూజిక్ రియాక్షన్ ఈసారి కూడా స్పీకర్లు బ్లాస్ట్ అవ్వాల్సిందే అని ఫ్యాన్స్ ఫిక్స్ అయ్యారు.

# రియలైజేషన్ ప్లాప్ ల్లోనేనా.. వివాదాల్లో కూడానా?





వైఫల్యాలు ఎన్నో గుణపాఠాలు నేర్పుతాయి. తదుపరి నిర్ణయాల విషయంలో పదిసార్లు ఆలోచించి తీసు కుంటాం. వైఫల్యాలు ఎన్నో గుణపాఠాలు నేర్పుతాయి. తదుపరి నిర్ణయాల విషయంలో పదిసార్లు ఆలోచించి తీసుకుంటాం. ఇందుకు ఎవరూ అతీతులు కాదు. అందరూ తప్పులు చేసి ఎదిగిన వారే. ఇటీవలే ఇలాంటి రియలైజేషన్ పూజాహెగ్డే మాటల్లో బయటపడింది. టాలీవుడ్ లో కెరీర్ పీక్స్ లో ఉండగా బాలీవుడ్ అవకాశాలు రావడంతో? ఉన్న అవకాశాలను కూడా వదులుకుని హిదీ పరిశ్రమకు వెళ్లిన సంగతి తెలిసిందే. అక్కడా వరుస వైఫల్యాలు ఎదురవ్వడంతో? ఎక్కువ ఆలోచించకుండ మళ్లీ సౌత లో అవకాశాల కోసం ప్రయత్నాలు మొదలు పెట్టి కొన్నింటిని అందుకుంది. ఇప్పుడిప్పుడే మళ్లీ తమిళ్ లో బిజీ అవుతుంది. హిందీలోనూ కొన్ని సినిమాలు చేస్తోంది. ఏదో ఒక సినిమా తో మంచి కంబ్యాక్ ఇస్తుంది అన్న నమ్మకం ఉంది. ఇదే సమయంలో కొన్ని సినిమాల్లో పాత్రల పరంగా తాను తీసుకున్న నిర్ణయాలు రేసులో వెనక్కి నెట్టనట్లుగా రియలైజ్ అయింది. అయితే రియలైజేషన్ కోలీవుడ్, బాలీవుడ్ కే పరిమితమా? టాలీవుడ్ లోనూ అనుసరిస్తుందా? అన్నదే టాపిక్ ఇక్కడ. ఆ మధ్య తెలుగులో ఓ స్టార్ హీరోతో ఓ భారీ బడ్జెట్ సినిమా చేసింది. చిత్రీకరణ మొదలైన దగ్గర నుంచే యూనిట్ తో వివాదాలు మొదలయ్యాయి. కమిట్ అయింది కాబట్టి ఆ సినిమా పూర్తిచేసింది. ప్రచారం మొదలయ్య సరికి మళ్లీ ఆ చిత్ర నిర్మాతలు, హీరోని ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేసినట్లు అప్పట్లో ప్రచారం జరిగింది. ప్రచారానికి సరిగ్గా సహకరించకుండా ఇబ్బంది పెడుతుందనే అంశం తెరపైకి వచ్చింది. అయితే అదంతా మౌనంగా..రసహ్యంగానే నడిచిది తప్ప తనకు తానుగా బహిర్గతం కాలేదు. ఈ విషయంలో బుట్ట బొమ్మను మెచ్చుకోవాల్సిందే. మనసులో ఉద్దేశం ఎలాంటిదైనా? ఓపెన్ అవ్వలేదు. మరి ఇలాంటి విషయాల పట్ల అమ్మడిలో రియలైజేషన్ కలిగిందా? లేదా? అన్నది తేలాలి. తప్పు ఎవరిది? అన్నది పక్కన బెడితే? తన వైపు నుంచి సినిమాకు ఎంత వరకూ న్యాయం జరిగిందన్నది ఓపెన్ అయితే ఇబ్బందే ముంది. అదే చేయగల్గితే మళ్లీ తెలుగులోనూ అవకాశాలు వచ్చే అవకాశం ఉంది. ఆ కారణంగానే టాలీవుడ్ లో ఛాన్సులు రాలేదు అనే అపవాద నుంచి బయట పడే అవకాశం ఉంటుంది.

# 'కన్నప్ప' డైరెక్టర్ని వెతికి పట్టుకుంది పెద్దాయనా!



తానే కర్త, కర్మ, క్రియగా పని చేసాడు. సినిమాలో కొన్ని సన్నివేశాల్ని కూడా తానే స్వయంగా డైరెక్ట్ చేసినట్లు రివీల్ చేసాడు. మంచు విష్ణు కథానాయకుడిగా నటించిన కన్నప్ప రిలీజ్ కు రెడీ అవుతోంది. ఇటీవలే గుంటూరులో గ్రాండ్ గా ఈవెంట్ కూడా నిర్వహించారు. ప్రభాస్, మోహన్ లాల్, అక్షయ్ కుమార్, మోహన్ బాబు లాంటి స్టార్లతో భారీ కాన్వాస్ పై తెరకెక్కిన చిత్రమిది. మోహన్ బాబు ఈ చిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మించారు. మంచు ఫ్యామిలీకి ఈ సినిమా ఓడ్రీమ్ ప్రాజెక్ట్ . ఈ సినిమా కోసం స్వయంగా విష్ణు కలం పట్టాడు. తానే కర్త, కర్మ, క్రియగా పని చేసాడు. సినిమాలో కొన్ని సన్నివేశాల్ని కూడా తానే స్వయంగా డైరెక్ట్ చేసినట్లు రివీల్ చేసాడు. ఈ సినిమాతో ముఖేష్ కుమార్ సింగ్ దర్శకుడిగా పరిచయమవుతున్నాడు. అయితే ఇతను ఎవరు? అన్నది ఎవరికీ తెలియదు. ఈ ప్రాజెక్ట్ కు సంబంధించి పనులన్నింటిని విష్ణు చూసుకున్నాడు. దీంతో డైరెక్టర్ ఎంపిక కూడా అతడి చేతలు మీదుగా జరిగిందనుకున్నారంతా. కానీ ఆ ఛాన్స్ విష్ణు తీసుకోలేదు. నిర్మాతగా వ్యవహరించిన మోహన్ బాబు తీసుకున్నట్లు గుంటూరు ఈవెంట్లో ఆయనే స్వయంగా రివీల్ చేసారు. ముఖేష్ కుమార్ సింగ్ ని డైరెక్టర్ గా తీసుకుందామని విష్ణుకు చెబితే తండ్రి మాటకు కట్టుబడి అతడు ఎవరు? ఏంటి? అనుభవం ఇలాంటి ఏ విషయాలు కూడా విష్ణు అడగకుండానే తాను రాసిన కథను ముఖేష్ కుమార్ సింగ్ చేతుల్లో పెట్టినట్లు మోహన్ బాబు ఓపెన్ అయ్యారు. ఓపెద్ద ప్రాజెక్ట్ ను మోహన్ బాబు చేతుల్లో పెట్టారంటే ఆయన అన్ని రకాలుగా ముఖేష్ ని పరీక్షించే ఉంటారు. నటుడిగా మోహన్ బాబుది ఐదు దశాబ్దాల సుదీర్ఘ ప్రస్తానం. ఎన్నో సినిమాల్లో న టించారు. మరెన్నో వైవిధ్యమైన పాత్రలతో డైలాగ్ కింగ్ గా ఫేమస్ అయ్యారు. నిర్మాతగానూ ఎన్నో సినిమాలు నిర్మించారు. ఆ అనుభవాన్నంతటిని రంగరించి ఎంతో నమ్మకంతో ముఖేష్ కుమార్ సింగ్ ని డైరెక్టర్ గా ఎంపిక చేసారు. మరి మంచు ఫ్యామిలీ డ్రీమ్ ప్రాజెక్ట్ ను ముఖేష్ ఎంత అద్భుతంగా తీసాడో తెలియా లంటే జూన్ 27 వరకూ వెయిట్ చేయాల్సిందే. పాన్ ఇండియాలో ఈ చిత్రం రిలీజ్ అవుతుంది.

# బీచ్‌లో చిల్ అవుతున్న అందాల రీతూ




తాజాగా ఈ అమ్మడు బీచ్ ఫోటోలను షేర్ చేయడం ద్వారా అందరి దృష్టిని ఆకర్షించింది. ఎన్టీఆర్ 'బాద్షా' సినిమా చిన్న పాత్రలో నటించిన రీతూ వర్మ ఆ తర్వాత పలు సినిమాల్లో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చింది. తెలుగు మూలాలు ఉన్న అమ్మాయి కావడంతో టాలీవుడ్ ఈ అమ్మడిని ఆశించిన స్థాయిలో ఆధరించలేదు. ప్రేక్షకులు ఈమెను ఆదరిస్తూ ఉన్నా కూడా ఇండస్ట్రీ వర్గాల వారు మాత్రం ఈమెకు తగ్గ పాత్రలు ఇవ్వలేదు. ముఖ్యంగా స్టార్ హీరోల సినిమాలకు ఈమెను హీరోయిన్‌గా కనీసం కన్సిడర్ చేయలేదు. అందుకే ఈ అమ్మడు చేసిన సినిమాలు అన్నీ కూడా చిన్నవి, మీడియం బడ్జెట్ సినిమాలు అనే విషయం తెల్సిందే. పెళ్లి చూపులు సినిమాలో హీరోయిన్‌గా నటించడం ద్వారా రీతూ వర్మకు మంచి గుర్తింపు దక్కింది. హైదరాబాద్‌లో పుట్టి పెరిగిన రీతూ వర్మ నటనపై ఆసక్తితో అందాల పోటీల్లో పాల్గొంది. విల్లా మేరీ కాలేజ్ ఫర్ ఉమెన్ నుంచి ఇంటర్ పూర్తి చేసిన ఈ అమ్మడు మల్లారెడ్డి ఇంజనీరింగ్ కాలేజ్‌లో ఇంజనీరింగ్ పూర్తి చేసింది. ఆ తర్వాత హైదరాబాద్‌లో నిర్వహించిన బ్యూటీ పోటీల్లో పాల్గొంది. అంతే కాకుండా మోడలింగ్‌లోనూ ఈ అమ్మడు ఆకట్టుకుంది. నటనపై ఆసక్తితో డాన్స్‌లోనూ శిక్షణ తీసుకుంది. ఆకట్టుకునే అందం తో పాటు, మంచి ప్రతిభ ఉన్న నటి కావడంతో ఈమెకు మంచి ఫ్యూచర్ ఉంటుందని అంతా భావించారు. కానీ ఈ అమ్మడికి అంతగా ఆఫర్లు రాలేదు. ముఖ్యంగా ఈ అమ్మడికి పెద్ద సినిమాల్లో ఛాన్స్ దక్కలేదు. తెలుగులో ఆఫర్లు దక్కక పోవడంతో ఇతర భాషల్లోనూ ఈమె ప్రయత్నాలు చేసింది. తమిళ్‌లో పలు సినిమాల్లో నటించిన ఈ అమ్మడు ఇతర భాషల్లో నటించాలని భావించింది. తమిళ్‌లో మంచి గుర్తింపు దక్కించుకున్నప్పటికీ తెలుగులో ఈమె చేసిన పాత్రలు గుర్తింపు తెచ్చి పెట్టలేదు. ఈ ఏడాదిలో మజాకా సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అంతకు ముందు స్వాగ్ సినిమాలోనూ ఈమె నటించి మెప్పించింది. తమిళ్‌లో ఈమె చేసిన మార్క్ ఆంటోనీ భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. సినిమాలకు పాజిటివ్ రెస్పాన్స్ దక్కుతున్నా అదృష్టం కలిసి రాకపోవడంతో స్టార్ డం దక్కడం లేదు. తెలుగులో ఈ అమ్మడు స్టార్ హీరోల సినిమాల్లో నటించడం కోసం వెయిట్ చేస్తుంది. ఇన్‌స్టాగ్రామ్‌లో భారీ ఫాలోయింగ్‌ను కలిగి ఉన్న ఈ అమ్మడు రెగ్యులర్‌గా అందాల ప్రదర్శన చేస్తూ అలరిస్తూ వస్తుంది. తాజాగా ఈ అమ్మడు బీచ్ ఫోటోలను షేర్ చేయడం ద్వారా అందరి దృష్టిని ఆకర్షించింది. కాన్స్టాన్స్ లెమురియా ప్రస్లిన్ సీషెల్స్ ప్రాంతంలో తీసుకున్న ఈ అమ్మడి ఫోటోలు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. బీచ్‌లో చిల్ అవుతున్న ఈ అమ్మడి ఫోటోలు చాలా కూల్‌గా ఆకట్టుకునే విధంగా ఉన్నాయి అంటూ అభిమానులతో పాటు నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. అందాల రీతూ ఎప్పటిలాగే ఈ సినిమాతోనూ మెప్పిస్తుంది. మరి ముందు ముందు అయినా ఈఅమ్మడికి ఆఫర్లు మరిన్ని వస్తాయా అనేది చూడాలి.

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559